





ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

16

సోమవారం 1 జనవరి 2018

గరిష్ఠ ఉష్ణోగ్రత 30.9 । కనిష్ఠం 15.0



2017 గతించింది.. 2018 తొలిపొద్దు వికసించింది.. కొత్త ఆశలు, కొంగొత్త ఆశయాలతో నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికారు.. ఈ నవ వసంతం అందరికీ ఆయురారోగ్యాలను ఇవ్వాలని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. న్యూ ఇయర్ వేడుకలు జిల్లాలో అంబరాన్నంటాయి.. ఆదివారం మధ్యాహ్నం నుంచే జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. కేక్‌లను కొనుగోలు చేసేందుకు బేకరీల ముందు జనం బారులు తీరారు.. మద్యం దుకాణాలూ కిక్కిరిశాయి.. అర్ధరాత్రి వరకు విందు, వినోదాల్లో మునిగి తేలారు.. 12 కాగానే కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించారు.. డీజేలను అనుమతించకపోవడం, డ్రంకెన్‌డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ తనిఖీలతో వేడుకల్లో జోష్ కొంత తగ్గినట్లనిపించింది.

- మహబూబ్‌నగర్

కొత్త బంగారులోకం 2018

3

- 2017కు వీడ్కోలు.. 2018కి ఘన స్వాగతం
- యువత జోష్ మద్యం దుకాణాలు, బేకరీల కిటకిట
- డీజేలకు నో పర్మిషన్ .. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు
- రోడ్లపైకి రావడానికి జంకిన మందుబాబులు



జిల్లా కేంద్రంలో కొనుగోలుదారులతో కిక్కిరిసిన ఓ బేకరి

ఆకట్టుకున్న పెద్ద కేక్

జిల్లా కేంద్రంలో చిన్నారుల జోష్



మహబూబ్‌నగర్ 132/33-11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం

24/7

- వ్యవసాయానికి నేటి నుంచి నిరంతర విద్యుత్
- ఉమ్మడి జిల్లాలో 2,38,428 వ్యవసాయ కనెక్షన్లు

(వార్త 14లో..)



కమిషనర్ బాధ్యతలకు
ఆర్డీఓ నిరాసక్తి!

- ఇదే విషయం కలెక్టర్‌కు తెలిపిన అధికారి
- రాజకీయ కారణాలతోనే వెనకడుగు వేస్తున్నారన్న ప్రచారం..!

3





ఉద్యోగ, ఉపాధ్యాయుల అలవెన్సులు..



నారాయణపేట, డిసెంబరు 29: ఉద్యోగ ఉపాధ్యాయులు పొందే అలవెన్సులను పరిశీలిద్దాం. ప్రత్యేక అలవెన్సు.. పీఆర్సీ 2015లో ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత, ఏకోపాధ్యాయ పాఠశాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు అదనపు అలవెన్సులను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 56ను మే 2, 2015న జారీ చేసింది. దీని ప్రకారం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రూ.125, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్ఎంలకు రూ.150, ఉన్నత పాఠశాలలో పని చేస్తూ ఉన్నత తరగతులు బోధిస్తున్న లాంగ్వేజ్ పండిట్‌లు, ఉపాధ్యాయులకు రూ.150, ఏకోపాధ్యాయ పాఠశాల హెచ్ఎంలకు రూ.వంద, ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న లాంగ్వేజ్ పండిట్‌లకు ఆ పాఠశాలల స్కూల్ అసిస్టెంట్ పోస్టు మంజూరు లేక పోయినా ప్రత్యేక అలవెన్స్ రూ.150 మంజూరు చేయవచ్చునని పాఠశాల విద్యా సంచాలకులు మెమో నంబర్ 3277/ డీ 1- 4/ 2013 ఫిబ్రవరి 24, 2014న ఉత్తర్వులు జారీ చేశారు.

జీఓ ఎంఎస్ నెంబర్ 040

నారాయణపేట, డిసెంబరు 29: చూపులేని ఉపాధ్యాయులు పాఠ్యాంశాల ను చదవడానికి తనతో ఒక వ్యక్తిని పాఠశాలకు తీసుకు రావచ్చు. ఆ వ్యక్తికి రీడర్ అలవెన్స్ చెల్లిస్తారు. అందుకు సదరు ఉపాధ్యాయుడు సివిల్ సర్జన్ నుంచి వైద్య ధ్రువపత్రం పొంది ఉండాలి. ఆ పత్రాన్ని యజమాన్యానికి పంపి రీడర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం 2015 పీఆర్సీలో రీడర్ అలవెన్స్‌ను పెంచుతూ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి మార్చి 19, 2016న జీవో ఎంఎస్ నంబర్ 040ను విడుదల చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం ఎస్‌జీటీ, క్రాఫ్ట్ తత్సమాన కేటగిరి కల్గిన వారికి ప్రతి నెలా రూ.1200 చెల్లిస్తారు. స్కూల్ అసిస్టెంట్ తత్సమాన కేటగిరి వారికి ప్రతినెలా రూ.1500 చెల్లిస్తారు. జూనియర్ లెక్చరర్స్, పై స్థాయి వారికి రూ.2 వేలు చెల్లిస్తారు.

సమాచారం

పెరగని హెచ్ఆర్ఏ

వనపర్తి విద్యా విభాగం: తెలంగాణలో నూతన జిల్లాల పునర్విభజన జరి గి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం హెచ్ఆర్ఏ (ఇంటి అద్దె అలవెన్స్) పెంచలేదు. ప్రభుత్వం హెచ్ఆర్ఏ జీవోను కూడా విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదంటూ ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా రు. నూతన జిల్లాల ప్రాతిపదికన హెచ్ ఆర్ఏను పెంచి ప్రభుత్వం వెంటనే అమ లు చేయాలని, ఆయా జిల్లా కేంద్రాల్లో జనాభాతో నిమిత్తం లేకుండా హెచ్ఆర్ఏను 20 శాతం పెంచాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

హెచ్ఆర్ఏ జీవో రేట్లు ఇలా..

ఆర్‌పీఎస్ (రివైజ్‌డ్ పే స్కేల్) 2015 ప్రకారం హెచ్ఆర్ఏ రేట్లను నిర్ణయిస్తూ ప్రభుత్వం 2015 మార్చి 18న నంబర్ 27న విడుదల చేశారు. రూ.50 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్‌లోని ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 30 శాతం, గరిష్టంగా రూ.20 వేలు నిర్ణయించారు. అదే విధంగా 50 వేల నుంచి రెండు లక్షలలోపు జనాభా ఉన్న పట్టణాల్లోని ఉద్యో గులకు 14.5 శాతం గరిష్టంగా రూ.15 వేలు నిర్ణయించారు. రాష్ట్రంలోని జనాభా 50 వేలకు తక్కువగా ఉన్న ఇతర ప్రాం తాల్లో పనిచేసే ఉద్యోగులకు 12శాతం, గరిష్టంగా రూ.15 వేలు, నగరాల, పట్ట ణాల శివారు ప్రాంతాలు అనగా ఎని మిది కిలోమీటర్ల పరిధి మేరకు ఆయా నగరాలు, పట్టణాల హెచ్ఆర్ఏ రేట్లు వర్తిస్తాయి. ఉద్యోగుల వేతనం (బేసిక్ పే)ను లెక్కిస్తూ హెచ్ఆర్ఏ ఇస్తామని జీవోలో పేర్కొన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రంలో జనాభాతో నిమిత్తం లేకుండా హెచ్ఆర్ఏ 20 శాతం పెంచాలని ప్రభుత్వ ఉద్యో గులు, ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

హెచ్ఆర్ఏ రేట్లు యథాస్థితిలోనే..

గత పది సంవత్సరాల కాలం నుంచి అన్ని రకాల రేట్లు పెరిగాయి. అద్దె రేట్లు కూడా చాలా పెరిగాయి. పీఆర్సీ -2105 నుంచి హెచ్ఆర్ఏ రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అన్ని ఉద్యోగ సంఘాలు కోరుతున్నా యాథాస్థితిలోనే ఉంది. పది జిల్లాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కొత్త ప్రభుత్వం 31 జిల్లాలుగా విభజించడం వల్ల అనేక మంది ఉద్యోగులు అరకొర వసతులతో అద్దె ఇళ్లలో ఉంటున్నారు.

-శివశంకర్, జూనియర్ అసిస్టెంట్

పార్థసారథి ప్రస్థానం..

- ముగ్గురు తహసీల్దార్లు.. ముగ్గురు డాక్టర్లు..
- కలిసి వచ్చిన రెవెన్యూ శాఖ
- తండ్రి బాటలోనే తనయులు
- ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసి గ్రూప్- 2తో తహసీల్దార్‌గా విధులు

నారాయణపేట, డిసెంబరు 29: ఆ కుటుంబంలో ముగ్గురు తహసీల్దార్లు, ముగ్గురు డాక్టర్లు ఉన్నారు. తండ్రి బా టలోనే తనయులకు రెవెన్యూ శాఖలో ఉద్యోగాలు కలిసి వచ్చాయి. ఉపాధ్యాయ వృత్తిలో కొన్నాళ్లు కొనసాగి తరగతి గదిలో విద్యార్థులకు విద్యను బోధించి నవ సమాజాన్ని తయారు చేసే అవ కాశాన్ని అంది పుచ్చుకొని గ్రూప్ -2 రాసి రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహ సీల్దార్‌గా నియామకమై ప్రస్తుతం నారాయణపేట తహసీల్దార్‌గా కొనసాగుతున్న పార్థసారథి ప్రస్తావనం ఇలా..

కుటుంబ నేపథ్యం..

బాలస్వామి బాలకిష్టమ్మ దంపతులకు ముగ్గురు సంతానంలో ఇద్దరు మగ. ఒక ఆడపడుచు ఉన్నారు. స్వగ్రామం వీపనగండ్ల మండలం జటప్రోలు ముంపునకు గురి కావడంతో 1980లో మహబూబ్ నగర్‌కు మకాం మార్చారు. వీరి పెద్ద కుమారుడు రవీందర్ బీహెచ్ఎంఎస్ డాక్టర్‌గా 98వరకు కొనసాగి గ్రూప్ -4లో పరీక్ష రాసి ఉత్తీర్ణులై ప్రస్తుతం తహసీల్దార్‌గా హైదరాబాద్ సీసీఎల్ఏలో విధులు నిర్వహిస్తున్నారు. రెండో కుమార్తె హైమావతి పూడూరు మెడికల్ ఆఫీసర్‌గా కొనసాగుతుండగా, బావ కూడా డాక్టర్‌గానే కొనసాగుతున్నారు. మూడో కుమారుడైన పార్థసారథి కొన్నాళ్లపాటు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి గ్రూప్-2 ద్వారా రెవెన్యూ శాఖలో ఉద్యోగం పొంది తహసీల్దార్‌గా రాణిస్తున్నారు. తండ్రి బాలస్వామి రెవెన్యూశాఖలో పనిచేసి మానవపాడు తహసీల్దార్‌గా 2006లో పదవీ విరమణ పొందారు. తండ్రి బాటలోనే తనయులైన ఇరువురు అన్నదమ్ముళ్లు రవీందర్, పార్థసారథి తహసీల్దార్లుగా రాణిస్తున్నారు.



తహసీల్దార్‌గా విధుల్లో పార్థసారథి

విద్యాభ్యాసం..

పేట తహసీల్దార్‌గా కొనసాగుతున్న పార్థసారథి వి ద్యాభ్యాసం మహబూబ్ నగర్ షాషబ్ గుట్ట ప్రాథమిక పాఠశాలలో 1నుంచి 3వ తరగతి వరకు, భారతీ విద్యానికేతన్ ఎయిడెడ్ పాఠశాలలో 4నుంచి 6వ తరగతి వరకు, కొల్లాపూర్ నవోదయ విద్యానికేతన్ లో 7వ తరగతి, సత్యసాయి విద్యా నిలయం ఎయిడెడ్ స్కూల్‌లో 8నుంచి పదో తరగతి వరకు చదివారు. ఇంటర్ నవోదయ జూనియర్ కళాశాలలో చేశారు. డైట్ కళాశాలలో టీటీసీని 1995- 96 వరకు చేశారు. 97లో ఎంసెట్‌లో బీఎస్సీ అగ్రికల్చర్ సీట్ రాజేంద్రనగర్‌లో సీటు వచ్చింది. 98లో డీఎస్సీలో ఎస్జీటీగా ఉపాధ్యాయుడిగా మక్తల్ మండలం మంథన్ గోడ్ యూపీఎస్ పాఠశాలలో ఆగస్టు 29న విధుల్లోకి చేరారు. డా.బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో డిగ్రీని 1998 నుంచి 2001 వరకు చేశారు. 2001లో కోయిల్ కొండ మండలం రామన్నపల్లే తండా పాఠశాలకు బదిలీ కాగా ఏడేళ్ల పాటు విధులు నిర్వర్తించారు. 2002 నుంచి 2004 వరకు ఉస్మానియాలో పీజీ జూవాలజీ చదవగా, 2004-05 లో బీఈడీని వనపర్తిలోని ఉషోదయ కళాశాలలో పూర్తి చేశారు. 004లో గ్రూప్ -1 మెయిన్స్‌లో వచ్చినా ఇంటర్వ్యూ కలిసి రాలేదు.



మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న పార్థసారథి (ఫైల్)

- 2008లో గ్రూప్ -2 రాసి 2009 అక్టోబర్ 21న గండీడ్ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించి 2013 వరకు కొనసాగారు.
- 2013 మే 29న కొల్లాపూర్ తహసీల్దార్‌గా పదోన్నతితో బాధ్యతలు స్వీకరించి 2014 ఫిబ్రవరి వరకు కొనసాగి ఎన్నికల కోడ్ దృష్ట్యా ఐదు నెలలపాటు సిద్దిపేట తహసీల్దార్‌గా పని చేసి తిరిగి కొల్లాపూర్‌కు వచ్చారు.
- జిల్లా విభజనలో భాగంగా 2016 అక్టోబర్ 11న మరికల్ మండల తహసీల్దార్‌గా మూడు నెలల పాటు పని చేసి 2017 ఫిబ్రవరి 6న పేట తహసీల్దార్‌గా పార్థసారథి విధులు చేపట్టి కొన సాగుతున్నారు.

2005లో వివాహం..

తహసీల్దార్ పార్థసారథికి 2005లో స్వాతితో వివాహం జరిగింది. భార్య గృహిణిగా కొనసాగుతూ ముగ్గురు సంతానంలో ప్రణవి 6వ తరగతి, హాసిని 5వ తరగతి, సాయి శ్రీ అభిరాం కిడ్స్‌లో చదువుకుంటున్నారు.



కుటుంబ సభ్యులతో పార్థసారథి

అవార్డులు..

- 2014 నుంచి 2017 వరకు వరుసగా ఆరు సార్లు ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డులను అప్పటి కలెక్టర్ శ్రీదేవి, మంత్రులు లక్ష్మారెడ్డి, జూపల్లి కృష్ణారావ్, కలెక్టర్ రోనాల్డ్ రోస్ చేతుల మీదుగా అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహక స్పెషల్ ఇంక్రిమెంట్లను ఏడాదిపాటు అందిస్తుండడంతో రెవెన్యూ శాఖా తరపున 2015- 16 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ పని తీరుకు గుర్తించి ఎంపిక చేశారు. ఉత్తమ మండలంగా కొల్లాపూర్ ఎంపిక కావడంతో 2016 జనవరి 26న కలెక్టర్ శ్రీదేవి, మంత్రి జూపల్లి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

సంతృప్తిని ఇచ్చిన సంఘటనలు..

- కృష్ణా పుష్కరాల్లో భాగంగా సోమశిల ఘాట్ దగ్గర ఆర్డీఓ దేవేందర్‌రెడ్డి, సీఐ రఘురాం బృందంలో ఉండి విధులు నిర్వహించడం సంతృప్తినిచ్చింది. ఉపాధ్యాయుడి కంటే ఎక్కువ గుర్తింపు ఉంటుందని గ్రూప్-2 రాసి రెవెన్యూ శాఖలోకి చేరారు. ముందుగా మెడిసిన్ కావాలని లక్ష్యం పెట్టుకున్నా టీచర్ ఉద్యోగం రావడంతో ప్రభుత్వ ఉద్యోగానికే ప్రాధాన్యత ఇవ్వాలని కుటుంబ సభ్యులు చెప్పారు.
- భూముల సేకరణలో నార్లాపూర్ రిజర్వాయర్ చేయడం, మిషన్ భగీరథలో ఇన్ టెక్ వెల్ సంప్ నిర్మాణం కోసం 15ఎకరాలు మొదటి సారిగా రాష్ట్రంలోనే ఎల్లూర్ నుంచి ఎంపిక చేసి పంపించడం ఆనందాన్ని ఇచ్చిందని ఆయన చెబుతున్నారు.

సందేశం..

చదువుపైనే భవిష్యత్తు ఉంది. యువత ఇష్టపడి చ దివితేనే భవిష్యత్తు ఉంది. చదువుల్లో బట్టీ పట్టే విధానానికి స్వస్తి చెప్పాలి. విషయ పరిజ్ఞానం తెలుసుకొని పెంపొందించుకోవాలి. జీవితంలో ఆటు పాట్లు ఉంటేనే రాణించగలం.



జిల్లా కేంద్రంలోని ఓ మద్యం దుకాణం ముందు కిటకిట



మైనర్ డ్రైవింగ్‌కు ఫైన్ వేస్తున్న ట్రాఫిక్ పోలీస్



విక్రయానికి సిద్ధంగా ఉన్న బొకేలు

కొత్త బంగారులోకం

- 2018కి ఘన స్వాగతం
- మద్యం దుకాణాలు, బేకరీలు హౌస్‌ఫుల్

మహబూబ్‌నగర్, డిసెంబరు,31: నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు విందు వినోదాల్లో మునిగి తేలారు. 12 గంటలకు 2017కు వీడ్కోలు పలికి.. 2018కి స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంతో పాటు నారాయణపేట, జడ్చర్ల, మక్తల్ వంటి పట్టణాలలో వేడుకలు అంబరాన్నంటాయి. రహదారులన్నీ జనంతో సందడిగా మారాయి.

కిక్కిరిసిన బేకరీలు, మద్యం దుకాణాలు

కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా బేకరీలు, మద్యం దుకాణాలు ఆదివారం మధ్యాహ్నం నుంచే కిటకిటలాడాయి. రాత్రి 7 గంటల తరువాత రద్దీ ఎక్కువైంది. కేక్‌ల కోసం జనం బేకరీల ముందు బారులు తీరారు. బేకరీ యజమానులు పలుచోట్ల రోడ్లపై టెంట్లు వేసి కేక్‌లను విక్రయించారు. బేకరీలను విద్యుద్దీపాలతో అలంకరించి, మ్యూజిక్‌తో జనాలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. పెద్ద పెద్ద బేకరీలు ఒక్కో చోట 4 నుంచి 5 వేల కేక్‌లను విక్రయించాయి. శనివారం నుంచే పలువురు ఆర్డర్లు ఇచ్చారు. గతేడాది కన్నా 30-40 శాతం వరకు కేక్‌ల విక్రయాలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. అర్ధరాత్రి 12 కాగానే ఇంట్లో కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి కేక్‌లు కట్‌చేశారు. ఒకరినొకరు కేక్‌లు తినిపించుకుంటూ న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్ దుకాణాల్లోనూ సందడి నెలకొంది.

హైదరాబాద్ నుంచి స్వాగత బొకేలు

12 తరువాత అందరి చేతుల్లో స్మార్ట్ ఫోనX లు దర్శనమిచ్చాయి. వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌ల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులకు బొకేల ద్వారా కొత్త సంవత్సరం గ్రీటింగ్స్ తెలుపనున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపారులు హైదరాబాద్ నుంచి బొకేలను తెప్పించారు. వీటి ధరలు రూ.150 నుంచి రూ.1,000 వరకు ఉన్నాయి. న్యూటౌనX వద్ద ఓ పూల వ్యాపారి బొకేలను పెద్ద ఎత్తున విక్రయానికి సిద్ధంగా ఉంచారు.

డ్రంకెనX డ్రైవ్‌తో మందుబాబులకు కళ్లెం

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లా అంతట మద్యం దుకాణాలు కిక్కిరిసాయి. ఒక్కో దుకాణం ఒక్క రోజే రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు మద్యాన్ని విక్రయించాయి. వైనX్సలు, బార్‌ల ఖజానా నిండిపోయింది. వీటితో పాటు చెకెనX, మటనX దుకాణాలు, రెస్టారెంట్ల వ్యాపారం జోరందుకుంది. నానX వెజ్ వంటకాలు, బిర్యానీకి జనం ఎగబడ్డారు. మద్యం తాగి వాహనాలు నడిపితే లోపలేస్తామని పోలీసులు కొద్ది రోజులుగా విస్తృత తనిఖీలు చేయడంతో పాటు ప్రచారం చేశారు. దాంతో చాలామంది తాగి రోడ్లపైకి రావడానికి భయపడ్డారు. గతంలో 12 కాగానే యువత వాహనాలపై రోడ్లపైకి వచ్చి కేరింతలు సంబురాలు చేసుకునేవారు. స్పీడ్ డ్రైవింగ్, చేసినా ట్రిపుల్ రైడింగ్ చేసినా, మైనర్లు వాహనాలు నడిపినా, తాగి రోడ్లపైకి వచ్చినా చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించడంతో రోడ్లపైకి వచ్చే వారి సంఖ్య తగ్గింది. జిల్లా వ్యాప్తంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి, పెట్రోలింగ్ నిర్వహించారు. డీజేలకు అనుమతించక పోవడంతో వేడుకల్లో హుషారు తగ్గింది.

జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు

జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రొస్, ఎస్పీ డాక్టర్ బి.అనురాధలు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని, అందరికీ సంక్షేమ పథకాలు మెరుగ్గా అందాలని ఆకాంక్షించారు.

కమిషనర్ బాధ్యతలకు ఆర్డీఓ నిరాసక్తి!

మహబూబ్‌నగర్, డిసెంబరు,31: పాలమూరు మున్సిపల్ కమిషనర్ బాధ్యతలను తీసుకునేందుకు ఆర్డీఓ లక్ష్మీనారాయణ ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. మున్సిపల్ కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్‌ను సరెండర్ చేయడంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా ఆర్డీఓను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ నియమించారు. సోమవారం ఆయన విధుల్లో చేరతారని అనుకుంటుండగా చేరలేదు. బాధ్యతలు తీసుకునేందుకు ఆర్డీఓ నిరాసక్తి చూపుతున్నారని సమాచారం. ఇదే విషయమై కలెక్టర్‌ను కలిసి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. దీంతో మరొకరికి బాధ్యతలు అప్పగించేందుకు కలెక్టర్ పలువురు అధికారుల పేర్లను పరిశీలిస్తున్నారు. తనకు ఇప్పటికే భూసేకరణ పనులు పెద్ద ఎత్తున ఉన్నందున ఆ పనుల్లోనే సరిపోతుందని, కమిషనర్‌గా పనిచేయాలంటే సమయం సరిపోనందున బాధ్యతలు తీసుకోలేకపోతున్నానని ఆర్డీఓ చెబుతున్నా.. కారణాలు వేరే ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. మున్సిపాలిటీలో ఉన్న రాజకీయాలకు జడిసే ఆయన వెనక్కి తగ్గారన్న విషయం స్పష్టమౌతోంది. అయిజా నగర పంచాయతీలో నాలుగు నెలలు ఇన్‌చార్జిగా పని చేసిన కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్‌పై వచ్చిన ఆరోపణలు చివరకు ఆయనను సరెండర్ చేసేవరకు వెళ్లాయి. మరోవైపు మున్సిపాలిటీలో అధికార, ప్రతిపక్షాల మధ్య నువ్వా.. నేనా? అన్న పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో కమిషనర్‌గా వస్తే రాజకీయ ఒత్తిడిలను తట్టుకోవడం కష్టసాధ్యమనే ఆయన వెనుకంజ వేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 3 లక్షల జనాభా ఉంది. 41 వార్డులు ఉన్నాయి. ఈ అతి పెద్ద మున్సిపాలిటీకి రావాలంటే కమిషనర్‌లు జంకుతున్నారు. రాజకీయ కారణాల వల్లే దేవ్‌సింగ్ కన్నా ముందు ఏడాదిలో ముగ్గురు కమిషనర్లు మారారు. ఇక్కడ పని చేయడానికి కమిషనర్లు జంకుతున్న తరుణంలో దేవ్‌సింగ్‌నాయక్ రెండున్నరేళ్లుగా పనిచేశారు. చివరకు అదే రాజకీయాల కారణంగా సరెండర్ కావాల్సి వచ్చింది. ఇప్పుడు కొత్తగా కమిషనర్లు రావాలంటే కూడా భయపడుతున్నారన్న ప్రచారం సాగుతోంది.

కమ్యూనిటీ భవనాలకు రూ.17.86 కోట్లు: ఎంపీ

రాజేంద్రనగర్, డిసెంబరు,31: పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి రూ.17.86 కోట్లు మంజూరయ్యాయని ఎంపీ జితేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీటి నిర్మాణం కోసం ముఖ్యమంత్రిని కోరగా ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి ఈ నిధులు విడుదల చేశారన్నారు. వీటితో జిల్లాలోని మహబూబ్‌నగర్, దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, జడ్చర్ల నియోజకవర్గాల్లో కమ్యూనిటీ భవనాలు, శ్మశాన వాటికల ప్రహరీలు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులను కేటగిరీ వారిగా విభజించి, ప్రతిపాదనలు తయారు చేసి పనులు చేపట్టాల్సిందిగా కలెక్టర్‌కు సూచించినట్లు తెలిపారు.

'టికెట్ ఆశించే హక్కు ప్రతి కార్యకర్తకూ ఉంది'



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించే హక్కు పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు ఉందని, దీన్ని కాదనే హక్కు ఎవరికీ లేదని దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ సభ్యుడు ప్రదీప్‌గౌడ్ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాతి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వాటిని మరో వర్గం నాయకులు శనివారం రాత్రి చించేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి డోకూరు పవనX కుమార్‌రెడ్డి వర్గీయులే ఫ్లెక్సీలు చించేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం ప్రదీప్ అనుచరులు ఆయా మండలాల పోలీస్‌స్టేషనX లలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దేవరకద్ర జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీకాంతX రెడ్డి, మండల అధ్యక్షుడు రాందాస్, ఎంపీటీసీ, సర్పంచX లు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవనX కుమార్‌రెడ్డిపై మండిపడ్డారు. లండనX నుంచి నేరుగా వచ్చి టికెట్ తీసుకుని ఎన్నికల్లో పోటీ చేసిన పవనX కే పార్టీ అవకాశం ఇచ్చిందని, అలాంటిది 22 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తూ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా పనిచేసిన అనుభవం గల ప్రదీప్‌గౌడ్ టికెట్ ఆశించడంలో తప్పేముందని ప్రశ్నించారు. వారిని పార్టీ నుంచి వీరిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫ్లెక్సీలు చించిన వారిపై అడ్డాకుల, మూసాపేట, కొత్తకోట, భూత్పూర్ మండలాల్లో పోలీసులకు ఫిర్యాదుచేశామన్నారు. సమావేశంలో నాయకులు వెంకట్రాములు, డోకూర్ శ్రీకాంతX రెడ్డి, భగవంతుగౌడ్, రాములమ్మ, ఆంజనేయులు, వెంకటేశX పాల్గొన్నారు.

దేవరకద్ర, డిసెంబరు 31: దేవరకద్రలోనూ జడ్పీటీసీ లక్ష్మీకాంతX రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు కుర్వ రాందాస్ విలేకరులతో మాట్లాడారు.

పోలీసులకు ఫిర్యాదు

భూత్పూర్, డిసెంబర్ 31: తాను భూత్పూర్‌లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారని దేవరకద్ర మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఆదివారం భూత్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ఫోనX లో మాట్లాడారు. 20 ఏళ్ల నుంచి కాంగ్రెస్‌లో పని చేస్తున్నానని, ఫ్లెక్సీలను పవనX కుమార్ వర్గీయులు తొలగించడం సరైంది కాదన్నారు.

మహబూబ్‌నగర్ సిటీ

కళాశాల అభివృద్ధికి తమవంతు కృషి

● ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబరు 31 : ఎన్టీఆర్ మహిళా డిగ్రీకళాశాల అభివృద్ధికి తమవంతు కృషి చే స్తామని పూర్వపు విద్యార్థులు అన్నారు. ఆదివారం జిల్లా కేం ద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీకళాశాలలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమం లో ఎన్టీఆర్ మహిళా డిగ్రీకళాశాల సమన్వయకర్త మంజుల, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటీఎంలలో చెత్తా చెదారం..!

» పేరుకుపోతున్న దుమ్ముధూళి » కొన్ని ఏటీఎంల నిర్వహణ అధ్వానం

ఏటీఎంల నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణంలోని కొన్ని బ్యాంకులకు సంబంధించిన వాటిల్లో చెత్తాచెదారం, దుమ్మూ, ధూళితో దర్శనమిస్తున్నాయి.. కస్టమర్లు దుమ్మూదూళికి ముక్కులు మూసుకుని లావీదేవీలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఏటీఎంలలో వచ్చిన రశీదులను కూడా అడ్డుగోలుగా అక్కడే పడవేస్తుండటంతో లోపలికి వెళ్ళగానే కొందరు అసలు ఏటీఎంలు పనిచేస్తున్నాయో లేదోనని వెనుదిరుగుతున్నారు. ఆక్సిస్, ఆంధ్రాబ్యాంక్‌లతో పాటు అక్కడక్కడ ఎస్‌బీఐ బ్యాంక్ ఏటీఎంల పరిస్థితి ఇలానే ఉంది. ఏటీఎం కేంద్రాల వద్ద చాలాచోట్ల సెక్యూరిటీ లేదు. గతంలో ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్‌ల వద్ద సెక్యూరిటీ ని ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు ఎవరూ లేకపోవడంతో వాటి నిర్వహణ దుర్భరంగా మారింది. ఏటీఎంల్లో దుమ్మూదూళి పేరుకుపోవడం వల్ల స్టక్ అవుతున్న సందర్భాలు లేకపోలేదు. ఆయా బ్యాంకుల అధికారులు స్పందించి ఏటీఎంలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉన్నది.

- ఫొటోజర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి


అడుగోలుగా పడేసిన రశీదులు


బస్టాండ్ సమీపంలోని ఆంధ్రాబ్యాంక్ ఏటీఎంలో పేరుకుపోయిన దుమ్ము


తెలంగాణ చౌరస్తాలోని ఆక్సిస్ బ్యాంక్ ఏటీఎంలోని దుమ్ముదూళి



షాషాబ్‌గుట్ట ఆక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో చెత్త చెదారం



మహబూబ్‌నగర్

తిరుమల	ఎంసీఏ
బాలాజీ	10
వెంకటాద్రి	ఆక్సీజన్
వెంకటేశ్వర గోల్డ్	హలో
శ్రీనివాస	అదిరింది
మహేశ్వరి	ఇఈ
శ్రీకృష్ణ	టైగర్ జిందాహై

కూరగాయల ధరలు



టమాట	10	క్యాప్సికమ్	50
వంకాయ	20	దొండకాయ	34
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బీర్నీస్	50
బెండ	40	బీట్‌రూట్	40
బీరకాయ	50	చామగడ్డ	40
కాకరకాయ	40	ఆలుగడ్డ	16
చౌళకాయ	40	కీరదోస	30
క్యాబేజి	30	ఉల్లిగడ్డ	40
క్యారెట్	50	చింతకాయ	40

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పరిమళగిరి అయ్యప్ప దేవాలయంలో అన్నదానం


రఘుపతిశర్మ గురుస్వామిని సన్మానిస్తున్న ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ కోట్ల కిషోర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 31 : పట్టణంలోని పరిమళగిరి అయ్యప్పస్వామి దేవాలయంలో రఘుపతిశర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పమాల ధరించిన స్వాములకు 61 రోజుల పాటు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్పస్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఆరేళ్ళుగా పరిమళగిరి అయ్యప్ప దేవాలయంలో నిర్వహిస్తున్నారని, ప్రతి ఏటా సుమారు 25 వేల మంది అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. గురుస్వాములు రఘుపతిశర్మ, సుదర్శన్ గౌడ్‌లను ఉపాధి హామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ కోట్ల కిషోర్‌రెడ్డి , అఖిలభారత్ అయ్యప్పదీక్ష పట్టణ ప్రధాన కార్యదర్శి సీమ నరెందర్ శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఆంజనేయులు గురుస్వామి, ఆలయ ధర్మకర్త ప్రతాప్‌రెడ్డి, రమేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'లింగబలిజలు ఐక్యంగా ఉండాలి'

పాలమూరు, డిసెంబరు 31 : వీరశైవ లింగాయత్ /లింగబలిజలు ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఏదుల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగబలిజలు అట్టడుగున ఉన్న వారికి సహకారం అందజేయాలన్నారు. జిల్లాలోని గ్రామ, మండలస్థాయి కమిటీలను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. లింగబలిజలందరిని సభ్యత్వం చేసుకోవాలన్నారు. పలు అంశాలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకున్నారు. సమావేశంలో గౌరవాధ్యక్షుడు కొండా వీరన్న, కార్యదర్శి బి.రవీందర్, హెచ్ .గౌరిశంకర్, శివశరణప్ప, రాజేంద్రప్రసాద్, ఎ.రాజ్‌కుమార్, ఉమారాణి, రాజలింగం, ప్రవీణ్‌కుమార్, సంఘం సభ్యులు అధికసంఖ్యంలో పాల్గొన్నారు.

బుద్ధభూమి మాసపత్రిక ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబరు 31: సమత కల్చరర్ సొసైటీ ఆధ్వర్యంలో బుద్ధభూమి మాసపత్రికను టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బెక్కెం జనార్దన్ ఆవిష్క రించారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెక్కెం జనార్దన్ , ప్రముఖ కవి వల్లభాపురం జనార్దన్ పాల్గొని మాట్లాడారు. బుద్ధుడు మొట్టమొదటి సోషలిస్ట్ అని పేర్కొన్నారు. మనిషికి నైతిక విలువలు అవసరమని బోధించారన్నారు. నాయకులు అయ్యన్న, ఆది లక్ష్మయ్య, వెంకటేష్ మాస్టర్, డాక్టర్ పరిమళ, బీరప్ప, అలహాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసి స్టెంట్ ప్రొఫెసర్ చంద్రయ్య, చరణ్, నర్సింహా, పబ్బతి శ్రీకృష్ణ, విజయ్‌కాంత్ , కాశీదాస్ పాల్గొన్నారు.

టీఎస్ జీహెచ్ ఎంఏ క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబరు 31 : తెలంగాణ స్టేట్ గజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలి ఆవిష్కరించారని జీహెచ్ ఎంఏ జిల్లా అధ్యక్షుడు మురళికృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజభాను, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు సర్దార్, సంఘం నాయకులు అనంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సుజాతపై అసత్య ఆరోపణలు అర్ధరహితం


నిరసన తెలుపుతున్న సంఘం సభ్యులు

పాలమూరు, డిసెంబరు 31: శాతవాహన యూనివర్శిటీలో పనిచేస్తున్న ప్రొఫెసర్ సుజాతపై అసత్య ప్రచారం, అసభ్య పదజా లంతో దూషించడం శోచనీయమని చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయ, శ్రీదేవి అన్నారు. ఆదివారం జిల్లా కేం ద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ సుజాతపై అసత్య ప్రచారం చేసిని వారిని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేయటాన్ని సహించలేని బీజేపీ, ఏబీవీపీ, బీజేవైఎం, ఆర్ఎస్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు దళిత విద్యార్థులపై దాడులు చేశారన్నారు. ఆందోళనలో టీపీఎఫ్ సమన్వయకర్త బుచ్చారెడ్డి, కె.మంగమ్మ, ఎస్.కవిత, ఎస్.మణ్యంకొండ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి అనంత్ కుమార్ హెగ్డేను

పదవి నుంచి తొలగించాలి

» మాలమహానాడు డిమాండ్

పాలమూరు, డిసెంబరు 31: కేంద్ర మంత్రి అనంత్ కుమార్ హెగ్డేను పదవి నుం చి తొలగించాలని తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.నరసింహా డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేం ద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పా టు చేసిన మాలల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నాటక రాష్ట్రంలోని కొప్పల్ జిల్లాలో కుక్‌నూర్‌లో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్రమంత్రి అనంత్ కుమార్ హెగ్డే మాట్లాడుతూ మేము రాజ్యాంగాన్ని మార్చడానికి వచ్చాం.... అందుకోసమే మేము ఉన్న దని అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేను ప్రధాన మంత్రిని అయ్యాయనని మోదీ చెబుతుంటే... తన కేబినెట్‌లోని సహచర మంత్రులు రాజ్యాంగాన్ని అవహేళన చేసినట్లు మాట్లాడితే కనీసం ఖండించకపోవటం దారుణమన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే బీజేపీకి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాజ్యాంగంలో అర్టికల్ 3ను పొందుపరచటం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. మరో వందేళ్లుదాటినా రాజ్యాంగం అప్ డేట్‌గా ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యం.బాలరాజు, కె.నరేందర్‌రాజు, జి.లక్ష్మయ్య, బాలకిష్టయ్య, యాదయ్య, అశోక్‌కుమార్, మునిస్వామి, విజయ్‌భాస్కర్ తదితరు లు పాల్గొన్నారు.

జాతరలో మంత్రి లక్ష్మారెడ్డి

బాలానగర్, డిసెంబరు 31: బాలానగర్ మండలపరిధిలోని పెద్దరేవల్లి, చిన్నరేవల్లి గ్రామాలలో నిర్వహించిన జాతర, కల్యాణోత్సవంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రికి గ్రామస్థులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ, టీఆర్ఎస్ నాయకులు సాదు వెంకట్‌రెడ్డి, వెంకటాచారి, లక్ష్మణ్‌నాయక్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, చిన్న రేవల్లి సర్పంచX శ్రీనివాస్‌గౌడ్, బోడజానంపేట సర్పంచX రాజేందర్‌సింగ్, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అనిరుధ్ రెడ్డి జన్మదిన వేడుకలు

రాజాపూర్, డిసెంబరు 31: మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో ఆదివారం అనిరుధ్‌రెడ్డి యువసేన నాయకులు జానంపల్లి అనిరుద్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నవాబ్‌పేట, జడ్చర్ల, బాలానగర్, మిడ్జిల్, రాజాపూర్ మండలాలకు చెందిన అనిరుద్ యువసేన నాయకులు సుమారు 2500ల మంది కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుర. మాజీ ఎమ్మె ల్యే టిపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతX , ప్రేమ్, రమణ, రమేష్, ప్రశాంతX కుమార్, జడ్చర్ల నియోజకవర్గంలోని అనిరుధ్‌రెడ్డి యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్జర్లలో..

ప్రముఖ పారిశ్రామికవేత్త, యువనేత అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం అనిరుధ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనిరుధ్ రెడ్డి యువసేన నాయకులు ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీధర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, నాగేష్, విజయ్, వినోద్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోరుమోటారు ప్రారంభం...

రాజాపూర్, డిసెంబరు 31: మండల పరిధిలోని తుంగమ్మగడ్డ తండాలోని పాఠశాల ఆవరణలో కొద్ది రోజుల క్రితం జానంపల్లి అనిరుధ్‌రెడ్డి స్వంత నిధులతో బోరు మోటారు వేయించారు. ఆ బోరులో నీరు పుష్కలంగా రావడంతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మల్లురవి, అనిరుధ్ రెడ్డి బోరుమో టారును ప్రారంభించారు. తండావాసులు అనిరుధ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానం

జడ్చర్ల అర్బన్, డిసెంబరు 31: కరాటేలో శిక్షణపొంది బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులకు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్ ఆదివారం బెల్టులు ప్రదానం చేశారు. స్థానిక చంద్రా గార్డెనX ఫంక్షనX హాల్‌లో యూనివర్సల్ షొటోకానX మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 51 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మాస్టర్ సయ్యద్ అశ్వాక్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో రాణించి పతకాలు సాధించిన విద్యార్థులు అభిరామ్, హృతిక్, సింధూర్ వికాస్, తను తదితరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లయనX్స క్లబ్ అధ్యక్షుడు విశ్వనాథం, హనుమంతX రావు, అయ్యూబ్‌ఖానX , అవద్, పెంటయ్య, ఇలియాస్, ముస్తాఖ్, నేహ, హన్సిక తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి టీ మాస్ ఉద్యమబాట

జడ్చర్ల అర్బన్, డిసెంబరు 31: ఈ నెల 2 నుంచి 26వ వరకు టీ మాస్ ఉద్యమబాట పట్టనుందని టీ మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు పోలె జగనX పేర్కొన్నారు. స్థానిక సీఐటీయు ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం టీమాస్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామాలు, పట్టణ కేంద్రాలు లక్ష్యంగా జడ్చర్ల మండలంలోని 10 గ్రామాలు, పట్టణంలోని 5 వార్డులలో టీమాస్ సభ్యులు పర్యటించి ప్రజా సమస్యలు తెలుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహ కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి, వనమాల, నా గమణి, యాదయ్య, దస్తగిరి, బాల్‌చెన్నయ్య, రమేష్, రాజు, కురుమూర్తి, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

21న పూర్వ విద్యార్థుల సమావేశం

జడ్చర్ల, డిసెంబరు 31 : ఈ నెల 21న పట్టణంలోని చంద్రాగార్డెన్స్‌లో బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. సమావేశానికి పాఠశాలలో చదివిన ప్రతివిద్యార్థి హాజరుకావాలని కోరారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మిడ్జిల్, డిసెంబరు31: మండలంలోని వెలుగొమ్ముల గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని వీధుల వెంట ఉరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగేశ్వర్‌గౌడ్, కమిటీ సభ్యులు చెన్నయ్య, బాల్‌రెడ్డి, లక్ష్మమ్మ, వెంకటయ్యగౌడ్, ఆర్చకుడు బానుశర్మ పాల్గొన్నారు.

'సర్వసభ్య సమావేశానికి హాజరుకండి'

బాలానగర్, డిసెంబరు 31: 3వ తేదీన ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే మండల సర్వసభ్య సమా వేశానికి వివిద గ్రామాలకు చెందిన సర్పంచX లు ఎంపీటీసీలు సంబంధిత అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మభ్యపెడుతూ అధికారం చెలాయిస్తోంది

- ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే పల్లె పల్లెకు తెలుగుదేశం కార్యక్రమం
- టీడీపీ పతాక ఆవిష్కరణ
- టీఎస్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎర్రశేఖర్



పార్టీ జెండావిష్కరిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎర్రశేఖర్

జడ్చర్ల, డిసెంబరు 31 : రాష్ట ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ అధికారం చెలాయిస్తోందంటూ టీఎస్ టీడీపీ మహబూబ్‌నగర్‌జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఆరోపించారు. జడ్చర్ల మండలంలోని తంగెళ్లపల్లిలో ఆదివారం పల్లె, పల్లెకు తెలుగు దేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చకుండా, ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని విమర్శించారు. రిజర్వేషన్లు పెంచుతామంటూ గిరజనులు, ముస్లింలను, ఉద్యోగా లు కల్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వమన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేయకుండ రైతులను ఇబ్బందులకు గురిచేయడంతో పాటు బ్యాంకులలో వడ్డీభారం మీదపడడంతో మరింత ఇబ్బందులకు గురయ్యారని ఆరోపించారు. గ్రామాలలో అభివృద్ధి జరిగిందంటే కేవలం టీడీపీ హయాంలోనేనని తెలిపారు. టీడీపీ హయాంలోనే ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించేందుకు వాటర్‌ట్యాంకులను నిర్మించడం, ప్రతి గ్రామంలో రోడ్లు, మురుగుకాలువల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరాటేశ్రీను, వెంకటరమణ, శేఖర్, జగదీశ్ సాంక్ల, పర్వవేది, అనంత్‌కిషన్, మురళీ, శ్రీను, వాజీద్, చీకూరిశ్రీనివాసులు, వెంకటయ్య, గ్రామస్థులు భీమయ్య, గోపాల్, శ్రీను, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

జడ్చర్ల, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను పట్టణవాసులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీకళాశాలలోని డాక్టర్ అంబేద్కర్ యూనివర్సిటీ స్టడీసెంటర్‌లో నూతన సంవత్సరానికి మొదటి సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు కిష్టారెడ్డి కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్‌కుమార్, యాదగిరి, కృష్ణయ్య, మైబన్న, వెంకటయ్య, నర్సిములు, వెంకట్రాములు, స్టడీసెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు. మనసేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు.

చీరల పంపిణీ..

పట్టణంలోని సకలదేవతల దేవాలయం ఆవరణలో ఆలయ వ్యవస్థాపకులు పాలాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా నిరుపేద మహిళలైన 8మందికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థుల శ్రమదానంతో శుభ్రమైన కాలనీలు



మాచారంలో స్వచ్ఛ భారతX నిర్వహిస్తున్న గ్రామస్థులు

జడ్చర్ల, డిసెంబరు 31: స్వచ్ఛభారత్, స్వచ్ఛతెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని మాచారం గ్రామస్థులు శ్రమదానం నిర్వహించారు. గామంలోని పలుకాలనీలలో సర్పంచ్ అనురాధ, గ్రామస్థులు కలిసి, వీధులను శుభ్రం చేశారు. మహిళా సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బడుగులకు ఉచిత విద్యనందించాలి

జడ్చర్ల అర్బన్, డిసెంబరు 31: విద్యా హక్కుచట్టం అమలు చేసి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ఉచిత విద్యను అందించాలని స్టూడెంట్ రైట్స్ ఆఫ్ ఎడ్యుకేషనX సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దరాజు, జిల్లాఅధ్యక్షుడు లింగం ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. సంవత్సరానికి 10 శాతం చొప్పున ఫీజులు పెంచుకోవచ్చని చెప్పటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి స్పందించాలని డిమాండ్ చేశారు.

సామాజిక సేవలను విస్తరించేందుకు కృషి



కేక్‌ను కట్‌చేస్తున్న అల్వాల్‌రెడి

మిడ్జిల్, డిసెంబరు31: మండలంలోని అనిరుద్ యువసేన సమాజిక సేవలను విస్తరించేందుకు కృషిచేస్తామని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి తెలిపారు. యువపారిశ్రమికవేత్త జనంపల్లి అనురుద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనిరుద్‌యువసేన నాయకులు బాలికల వసతి గృహంలో కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం వృద్దులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మిడీయా సెల్ ఇంచార్జి గౌస్, నాయకులు రమేష్, శంకర్, జహాంగీర్ పాల్గొన్నారు

రాష్ట్రంలో 24 గంటల కరెంటు

మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు

నవాబ్‌పేట, డిసెంబరు 31: తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తుందని, వెనుకబడ్డ పాలమూరు రైతాంగానికి ఎంతో మేలని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు, ఎంపీపీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మెనX రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా సోమవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి రైతులతో క్షీరాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రతాప్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

పశువైద్యాధికారులపై ఎంపీపీ ఆగ్రహం

నవాబ్‌పేట, డిసెంబరు 31: మండలంలో పశువైద్యాధికారులు తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీపీ శ్రీనివాస్, పశుసంవర్ధకశాఖ జేడీ దుర్గయ్యకు ఫిర్యాదు చేశారు.

మంటపం నిర్మాణానికి భూమి పూజ

జడ్చర్ల, డిసెంబరు 31 బాదేపల్లి పాతబజారు శ్రీరంగనాయకస్వామిగుట్టపైకి వెళ్లే మెట్ల మార్గం వద్ద మంటపం నిర్మాణానికి భూమిపూజను ఆదివారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఉద్దాల కోసం మంటపం నిర్మించాలని ఉత్సవాల నిర్వాహకులు, రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డిని కోరడంతో మంటపం నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడ్గల్‌యాదయ్య, పిట్టలమురళీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధర్నా

నవాబ్‌పేట, డిసెంబరు 31: మండల పరిధిలోని విలీన గ్రామాలైన సాకలిపల్లి, కొత్తపల్లి, కన్మనX కాల్వ, మరికల్, మల్కాపూర్ గామాలను ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో కలపాలని కోరుతూ గ్రామస్థులు వెంకటయ్య తదితరులు ఆందోళన చేపట్టారు.

ఘనంగా గ్యార్మీ

మిడ్జిల్, డిసెంబరు31: మండల కేంద్రంలోని గ్యార్మీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మిడీయాసెల్ ఇనX చార్జి గౌస్, నాయకులు జహంగీర్, శంకర్, హరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

నవాబ్‌పేట, డిసెంబరు 31: మండల పరిధిలోని యన్మనగండ్ల గ్రామంలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప గురుస్వాములు జంగయ్య, వెంకటేష్ ఆధ్వర్యంలో 18 మెట్ల పడి పూజ కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖరయ్య, లక్ష్మయ్య, రాంచంద్రయ్య, రఘువీర్, జంగయ్య, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

బాధిత రైతుకు పరామర్శ

నారాయణపేట, డిసెంబరు 31 : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామ రైతు రఘువీర్‌ను ఆదివారం సాయంత్రం బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకోబా, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ , సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు కాశీనాథ్, బల్‌రామ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మంతు, మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పరామర్శించారు. అంతకుముందు ఉదయం బీజేపీ నాయకులు నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి, సత్యయాదవ్, ప్రభాకర్‌వర్ధన్ వత్తుగుండ్ల గ్రామానికి వెళ్లి రైతు రఘువీర్‌ను పరామర్శించారు.

సంక్షిప్త వార్తలు

బువ్వమ్మ గుట్ట దర్గాలో ఘనంగా ఖవ్వాలి


దర్గాను సందర్శించిన టీఆర్ఎస్ నాయకుడు శివకుమార్‌రెడ్డి

నారాయణపేట, డిసెంబరు 31 : బువ్వమ్మ గుట్ట దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా పీఠాధిపతి సయ్యద్ గయాసుద్దిన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారు జామున వరకు ఖవ్వాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పాటలతో తమతమ అభిరుచులను వెల్లడించారు. టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్‌రెడ్డి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా పీఠాధిపతి సయ్యద్ గయాసుద్దిన్ శాలువా, పూలమాలతో ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమీరుద్దిన్ , అబ్దుల్ సలీం, నవాజ్ మూసా, దస్తగిరి చాంద్ పాల్గొన్నారు.

మక్కా యాత్రికుడికి సన్మానం

నారాయణపేట, డిసెంబరు 31 : మక్కా యాత్రకు వెళ్తున్న టీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మైనోద్దిన్ ను ఆదివారం స్థానికంగా ఆయన నివాసంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సదాశివారెడ్డి, జలీల్ ఉన్నారు.

ఎస్ఎల్‌డీసీ ప్రిన్సిపాల్‌గా సత్యభాస్కర్‌రెడ్డి

నారాయణపేట, డిసెంబరు 31 : స్థానిక సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆదివారం కె.సత్యభాస్కర్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు ఈయన ఇదే కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేశారు. యజమాన్య కమిటీ నియామకపు పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా సత్యభాస్కర్‌రెడ్డిని అధ్యాపక బృందం జయపాల్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, హీర్యానాయక్, శ్రీనివాసులు, నాగేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

'ఈశ్వరమ్మకు జాతీయ అవార్డు రావడం గర్వకారణం'

నారాయణపేట, డిసెంబరు 31 : దళిత సామాజిక అభ్యున్నతి సేవలకు గుర్తించి పేటకు చెందిన ఈశ్వరమ్మకు ఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అవార్డును ఇవ్వడం గర్వకారణమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగురావు నామాజీ, ఎంపీపీ మణెమ్మ కతలప్ప, హాజమ్మ, ముకుందప్పలు అన్నారు. ఆదివారం స్థానిక సుభాష్‌రోడ్‌లోని మహిళా సంఘం సభ్యులు అనిత బృందం ఆధ్వర్యంలో ఈశ్వరమ్మను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్యవక్తలుగా పాల్గొన్న పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్, కోఆప్షన్ కృష్ణ, బండి శివరాంరెడ్డి, తిరుపతమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆర్టీసీ బస్టాండ్‌లో నీటివసతి

నారాయణపేట, డిసెంబరు 31 : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో కొంత కాలంగా నీటి వసతి లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండగా, డీఎం బిక్షునాయక్ కృషితో కొత్తగా బోరు వేయించడంతో పాటు పైపులైన్ ఏర్పాటుతో సమస్య పరిష్కారం అయ్యింది. తాగునీటి వసతిని కల్పించడంపై ప్రయాణికుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

అయ్యప్ప స్వామి కరపత్రాల విడుదల

నారాయణపేట రూరల్, డిసెంబరు 31 : అయ్యప్ప స్వామి 23వ మహాపూజను పురస్కరించుకుని కరపత్రాలను స్థానిక వల్లంపల్లి రోడ్డులోని శబరిపీఠం సన్నిదానంలో ఆదివారం విడుదల చేశారు. ఈనెల 3న స్థానిక బసవేశ్వర స్వామి దేవాలయం వద్ద గురుస్వాములు అప్పి, గట్టు విజయ్, కాకర్లభీమయ్యల ఆధ్వర్యంలో నిర్వహించే అయ్యప్ప స్వామి మహాపడిపూజకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అంతకుముందు ఉదయం 8 గంటలకు బారంబావి నుంచి భారీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం ఉంటాయన్నారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఉన్నారు.



ఎరువులకూ బయోమెట్రిక్

▸▸ నేటి నుంచి ఫర్టిలైజర్ దుకాణాల్లో అమలు

నారాయణపేట, డిసెంబరు 31 : ఎరువులు కొనేందుకు దుకాణాల్లో బయోమెట్రిక్ విధానాన్ని సోమవారం నుంచి అమలు చేసేలా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లను చేపట్టింది. దాంతో ఎరువుల దుకాణాల్లో బయోమెట్రిక్ మిషన్ లో రైతులు వేలి ముద్రలను నొక్కి ఆధార్ కార్డులను ఉంచి ఇకపై ఎరువులను పొందాల్సి ఉంటుంది. నియోజకవర్గంలో 39 ఎరువుల దుకాణాలతో పాటు ఆరు సింగిల్ విండోలు, ఒక ప్రైవేటు డీలర్ దుకాణాలకు వ్యవసాయ శాఖ అధికారులు బయోమెట్రిక్ యంత్రాలను అమర్చేలా యజమానులను ఒప్పించి చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎరువుల దుకాణ యజమానులకు ఏడీఏ సక్ర్యనాయక్, ఆయా మండలాల ఏఓలు బయోమెట్రిక్ విధానం అమలుపై అవగాహన కల్పించారు. రైతులు తమ పంట పొలాల్లోని మట్టి నమూనాలను సేకరించి భూ సార పరీక్షలు చేయించి వాటి ఫలితాలకు అనుగుణంగా వాడాల్సిన ఎరువుల మోతాదుతో పాటు సాగు చేయాల్సిన పంటలు, పొందే దిగుబడిపై ప్రయోజనకరంగా ఉండేందుకు ఈ బయోమెట్రిక్ విధానం రైతులకు ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఇష్టానుసారంగా రైతులు ఎరువులు వాడడం వల్ల ఆశించిన మేర పంట దిగుబడి రాక భూసారం కోల్పోవడం వంటి సంఘటనలు ఎదురు కాకుండా ఉండేందుకు వీలు పడుతుందని చెబుతున్నారు. ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువులను డీలర్లు విక్రయించాలని ఆదేశాలు జారీ చేయడంతో అందుకనుగుణంగా దుకాణాల్లో ఈ విధానం అమలుకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ విధానంతో ఎరువుల వాడకాన్ని నియంత్రించడం, బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా ఉండడం, సబ్సిడీలు రైతులకు అందేలా చూడడంతో పాటు వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం వల్ల ఏ రకం ఎరువులు ఎన్ని సార్లు వినియోగించారనే అంశం గుర్తించడం సులభమవుతోందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. నారాయణపేట నియోజకవర్గంలోని కోయిల్‌కొండ, మరికల్, నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ మండలాల్లో మొత్తం 83,706 మంది రైతులు ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,90,506 ఎకరాల భూ విస్తీర్ణం ఉండగా అందులో 1,52,492 ఎకరాల్లో భూమి సాగులో ఉందని వ్యవసాయ అధికారుల నివేదిక ప్రకారం తెలుస్తోంది. నియోజకవర్గంలోని రైతులు ప్రధానంగా కంది, వరి, వేరుశనగ, తెల్లజొన్న, ఆముదం, పత్తి తదితర పంటలను సాగు చేస్తారు.


ధన్వాడలోని ఎరువుల దుకాణంలో బయోమెట్రిక్ యంత్రాన్ని పరిశీలిస్తున్న ఏఓ ప్రదీప్

బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలి

▸▸ అభివృద్ధి రుచి చూపించి తీరుతాం

▸▸ రూ.88.20 కోట్లతో అభివృద్ధి పనులు

▸▸ పుర చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్


సమావేశంలో మాట్లాడుతున్న గందె అనసూయ

నారాయణపేట, డిసెంబరు 31 : బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలని, పట్టణ అభివృద్ధి రుచి చూపించి తీరుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి చేయలేదని బీజేపీ కౌన్సిలర్లు చేసిన విమర్శలను ఖండించారు. అభివృద్ధి అంటే జొన్నలు వేస్తే పిండి వచ్చినంత సులువు కాదన్నారు. పేట అభివృద్ధి కోసం ఎవరి హయాంలో రానీ విధంగా నిధులను తీసుకువచ్చామన్నారు. రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, మిషన్ భగీరథ, గ్రీన్ ఫీల్డ్ మైదానం తదితర అభివృద్ధి పనులకు రూ.88.20 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఎమ్మెల్యే సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. మంజూరైన నిధులను ప్రతిపాదనల మేరకు ఖర్చు చేసి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మిషన్ భగీరథతో పాటు సత్యసాయి పథకం కొనసాగుతుందని వేసవిలో ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చూస్తామన్నారు. తాము చేసే అభివృద్ధిని ప్రతిపక్షం గుర్తించకపోయినా ప్రజలు గుర్తిస్తారన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు కాకర్ల నారాయణమ్మ, విజయలక్ష్మి, తరుణ్ బేగం, లక్ష్మి, జ్యోతి, అమీరుద్దిన్ , మారుతి, అక్కమహాదేవి తదితరులున్నారు.

కొత్త ఏడాదిపై కోటి ఆశలు


కొనుగోలుదారులతో సందడిగా మారిన పేటలోని బేకరీ

నారాయణపేట, డిసెంబరు 31 : కొత్త ఏడాది అన్ని విధాలా కలిసి రావాలని కోటిఆశలతో న్యూ ఇయర్‌కు పేట వాసులు స్వాగతం పలకనున్నారు. ఆదివారంతో 2017కి వీడ్కోలు పలికి 2018కి యువతీ యువకులతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల వారు ఘన స్వాగతం పలకనున్నారు. ప్రధానంగా అర్ధరాత్రి సమయంలో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పేందుకు యువత సిద్ధమయ్యారు. మద్యం దుకాణాలు, బేకరీలు, సెల్‌ఫోన్ దుకాణాల వద్ద రద్దీ కానవచ్చింది. పలు హోటళ్లవారు బిర్యానిలపై ఆఫర్లు ప్రకటించడంతో కొనుగోలు చేసేందుకు యువత ఆసక్తి చూపించారు. కొత్త ఏడాది అన్నివిధాలా కలిసిరావాలని ఆకాంక్షిస్తూ ఇంకొందరు పుణ్యక్షేత్రాలైన తిరుపతి, మంత్రాలయం, శ్రీశైలం, షిర్డీలకు దర్శనానికి తరలివెళ్లారు.

కిటకిట లాడిన బేకరీలు

మరికల్, డిసెంబరు 31 : కొత్త ఏడాదికి ఆహ్వానం పలికించేందుకు యువత ఆరాటం పడుతుండగా, స్థానిక బేకరీలు ఆఫర్లు ప్రకటించడంతో కిటకిటలాడాయి. కేక్ కొంటే కూల్ డ్రింక్ ఫ్రీ, రెండు కొంటే ఒక కేక్ ఫ్రీ తదితర ఆఫర్లు పెట్టారు. కేక్‌ల కొనుగోలుకు పోటా పోటీగా చిన్నారులు సైతం దుకాణాల ముందు బారులు తీరారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాసా కల్యాణం

నారాయణపేట రూరల్, డిసెంబరు 31 : పట్టణానికి సమీపంలో గల శ్రీతీర్థ ఉత్తరాధి మఠం శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీనివాసా కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు సత్యనిధి ఆచార్య, సింగారం సర్పంచ్ కొత్తకాపు నాగిరెడ్డి, కృపాకర్‌రెడ్డి, రామకృష్ణ, విజయాచారి, అనంతరావు, సీతారాం దీక్షిత్, జయతీర్థ, గురురాజాచారి, సుదీంద్రాచారి, కొప్రేశాచారి, కుమ్మణ్ణశాస్త్రి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	హలో
మహేశ్వరి	2 కంట్రీస్
బాబా 70 ఎంఎం	ఎంసీఏ
బాబా 35 ఎంఎం	కుటుంబ కథా చిత్రమ్

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	10	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	40
పాలకూర	40	బీర్నీస్	40
క్యాబేజీ	40	క్యారెట్	40
వంకాయ	30	చౌళకాయ	60

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,500
కిలో వెండి	రూ.40,000

పుర అధికారుల ఫోన్ నెంబర్లు

హోదా	పేరు	ఫోన్ నెంబర్
కమిషనర్	సురేష్	9618099288
ఇంజనీర్	మహేష్	9052158056
టీపీఎస్	శ్రావణి	9908897774
టీపీబీఓ	లాలప్ప	9177371660
అకౌంటెంట్	స్వాతి	9618099144
టెక్నికల్ ఆఫీసర్	రాజునాయక్	8801268951
శానిటరీ ఇన్ స్పెక్టర్	కేశవులు	9652177299
శా.ఇన్ స్పెక్టర్-2	శ్రీధర్	9848235495
సీ.అసిస్టెంట్	యూసూఫ్	9918099133
జూ.అసిస్టెంట్	రమేష్	9618099122
జూ.అసిస్టెంట్	మణ్యం	7732015392
బిల్ కలెక్టర్	పి.రమేష్	9618099322
బిల్ కలెక్టర్	ముస్తఫా	9885851235
బోర్‌వెల్ ఆపరేటర్	అనంతయ్య	7386695325

'నవాబ్‌పేట ఎంఈఓను సస్పెండ్ చేయడం తగదు'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబరు 31 : నవాబ్‌పేట ఎంఈఓ అనంతప్పను సస్పెండ్ చేయడం తగదని టీఎస్ జీహెచ్‌ఎం ఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, జగదీష్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఆయన్ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

జనవరి 21న పూర్వ విద్యార్థుల సమావేశం

జడ్చర్ల, డిసెంబరు 31 : ఈ నెల 21న పట్టణంలోని చంద్రాగార్డెన్స్‌లో బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు.

అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు

- అరకేజీ కేక్ 120 రూపాయలు
- పట్టణంలో పలు చోట్ల కేక్ స్టాల్స్
- కిటకిటలాడిన వైన్ షాప్‌లు
- ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్‌లు

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబరు 31 : పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచే సందడి మొదలైంది. అర్ధరాత్రి సరిగ్గా 12 గంటలకు 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. యువత కేరింతలు ఆకాశాన్ని అంటాయి. జిల్లా కేంద్రంలోని బేకరీ నిర్వాహకులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయించారు. కేజీ కేక్‌ను రూ. 200లకు, 1/2 కేజీ కేక్ రూ. 100లకు బెంగుళూరు అయ్యంగారి బేకరి వారు విక్రయించగా, స్థానిక మాడ్రన్ బేకరి, కాస్మిక్ బేకరి, రేవా బేకరి వాళ్లు తయారు చేసిన కేక్‌లను 1/2 కేజీ రూ. 120లకు, కేజీ కేక్ 240 రూపాయలకు విక్రయించారు. చిన్నపెద్ద తేడా లేకుండా కేక్‌లు కొనేందుకు తరలివరావడంతో బేకరీలు కిటకిటలాడాయి. అలాగే మటన్ ., చికెన్ సెంటర్లు కూడా కిటకిటలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా కొన్ని బేకరీ లు, హోటళ్ల ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. అలాగే వైన్స్ షాపుల దగ్గర సైతం మందుప్రియులు గుంపులు గుంపులుగా కనిపించారు. ఆదివారం సాయంత్రం నుంచే పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు.



కేక్‌లు కొనుగోలు చేసి తీసుకెళ్తున్న పట్టణ ప్రజలు






రంగుముగ్గులను కొనుగోలు చేస్తున్న పట్టణవాసులు


చికెన్ సెంటర్ వద్ద యువకుల సందడి


కేక్ ముచ్చట్లు..

రేపటి నుంచి టీ మాస్ ఉద్యమబాట

జడ్చర్ల అర్బన్, డిసెంబరు 31: ఈ నెల 2 నుంచి 26వ వరకు టీ మాస్ ఉద్యమబాట పట్టనుందని టీ మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు పోలె జగన్ పేర్కొన్నారు. స్థానిక సీఐటీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం టీమాస్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, పట్టణ కేంద్రాలు లక్ష్యంగా జడ్చర్ల మండలంలోని 10 గ్రామాలు, పట్టణంలోని 5 వార్డులలో టీమాస్ సభ్యులు పర్యటించి ప్రజా సమస్యలు తెలుకుంటామన్నారు. ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, వనమాల, నా గమణి, యాదయ్య, దస్తగిరి, బాల్ చెన్నయ్య, రమేష్, రాజు, కురుమూర్తి పాల్గొన్నారు.

వేతన సవరణ కోసం సీఎంను కలుస్తాం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- పదవి విరమణ పొందిన మల్లయ్యకు ఘన సన్మానం

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబరు 31 : ఆర్టీసి కార్మికుల వేతన సవరణ కోసం ముఖ్యమంత్రిని కలుస్తామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసి డిపోలో అసిస్టెంట్ మెకానిక్ సూపర్‌వేజర్ మల్లన్న పదవి విరమణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే , టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వత్థామరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు మంచి వేతనం ఇచ్చేందుకు త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తామన్నారు. పదవి విరమణ చేస్తున్న మల్లయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్మికుడు ఆర్టీసి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశంలో టీఎంయూ రాష్ట్ర నాయకులు బీ.వై.రెడ్డి, టీఎంయూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీ.ఎల్.గౌడ్, రాష్ట్ర నాయకులు కొండన్న, నాయకులు పాల్గొన్నారు.


మల్లయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికి పోరాటాలు అవసరం

- సీపీఎస్ రద్దుకు ఉమ్మడిగా పోరాడాలి
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబరు 31 : ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ రద్దు కోసం పోరాటం అవసరమని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులతో కలిసి సీపీఎస్ రద్దుకై ఈ నెల 7న గజ్వేల్‌లో చేపట్టిన ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు సమిష్టిగా పోరాడాలన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీపీఎస్ రద్దు కాదని, కేంద్రం నిర్ణయం తీసుకోవల్సిన అంశం అన్నారు. సమావేశంలో టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షులు సనాతన బాల స్వామి, ప్రధాన కార్యదర్శి కామర్తి రాజశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్, టీఎన్ జీఓఎస్ అధ్యక్షుడు రామకృష్ణరావు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గట్టు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నారాయణగౌడ్ ప్రసంగించారు.కార్యక్రమంలో శ్రీను, శ్రీనివాస్‌గౌడ్, సుధీర్, భాషోపాధ్యాయ సంఘం , తెలంగాణ గిరిజనోపాధ్యాయ సంఘం, బీటీఏ, , క్లాస్‌ఫోర్త్ ఉద్యోగులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

భూత్పూర్, డిసెంబరు 31: తెలంగాణ టీచర్స్ యూనియన్ టేబుల్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన ఇంటి వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన వారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జుర్రు నా రాయణ, ప్రధాన కార్యదర్శి రవిందర్, కోశాధికారి విజయ్‌మోహన్ , జెడ్పీటీసీ చంద్రమౌళి, టీఆర్ఎస్ నాయకులు మల్లేష్, వెంకట్రాములు, ఖాదర్, వెంకటయ్య పాల్గొన్నారు.

నేరాలు తగ్గాయి

▶▶ ఎస్సై అశోక్‌కుమార్



దేవరకద్ర , డిసెంబరు 31: మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ లో నేరాలు చాలా తగ్గాయి. గతంలో పోల్చుకుంటే ఇప్పుడున్న పరిస్థితిల్లో నేరాలు చాలా తగ్గి పోయాయి. 2015లో 205 కేసులు నమోదు కాగా 2016లో 168, 2017లో 137 కేసులు నమోదు అయినట్లు ఆయన ఆదివారం విలేకరుల సమావే శంలో తెలి పారు. ఎప్పటికి దేవరకద్ర మండలం ప్రశాంతంగా ఉండే విధంగా ప్రజలు సహకరిస్తే నేరాలు ఇంకా తగ్గుతాయని అన్నారు. కనుక ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు.

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు



పట్టుబడిన ట్రాక్టర్

దేవరకద్ర, డిసెంబరు 31: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం వెంకటాయపల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సామాజిక వర్గాలు ఐక్యం కావాలి

చిన్నచింతకుంట, డిసెంబరు 31: సామాజిక వర్గాల వారు ఏకదాటిపై ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని టీమాస్ ఫోరం జిల్లా చైర్మన్ జలజం సత్యనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యుడు గులాంగౌస్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో టీమాస్ ఫోరం మండల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 93 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు ఉన్నారని వీరికి జనాభ ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ కోసం పోరాడితే దీనికి వ్యతిరేకంగా సీఎం వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా కమిటీ సభ్యుడు వేణుగోపాల్, నాయకులు వెంకటేష్, దాసరి చంద్రుడు, అంజన్న, ఎల్ఎం. రాజు, విశ్వనాథ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అహ్మదీయ సభలో పాల్గొన్న సీసీకుంట ముస్లింలు

చిన్నచింతకుంట, డిసెంబరు 31: పంజాబ్ రాష్ట్రంలోని ఖాదీయాన్ లో ప్రారంభమైన అహ్మదీయ సంస్థ 123వ వార్షిక బహిరంగ సభలో మూడు రోజుల పాటు జరిగాయని అహ్మదీయ ముస్లిం సంస్థ జిల్లా అధ్యక్షుడు వజీర్‌బాబు ఆదివారం ఫోన్ లో ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. మండలంలోని పలువురు ముస్లిం పెద్దలు ఈ సమావేశాల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

స్వచ్ఛభారత్ పై అవగాహన

అడ్డాకుల, డిసెంబరు 31: ఇంటింటికి మరుగుదొడ్డి, దా ని ప్రాముఖ్యతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ఆ దివారం జనరంజని కళాజాతబృ ందం మండల కేంద్రంలో ప్రజ లను చైతన్య చేశారు. బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల ఏర్పడే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘు, ఉపసర్పంచ్ భీమన్నయాదవ్, నాయకులు కుద్దూస్, శ్రీనివాసులు, కళాకారులు విజయ్‌చందర్, బాలస్వామి, సౌభాగ్య, స్వర్ణలత, శివ తదితరులు పాల్గొన్నారు.

దేశ ధర్మ రక్షణకు కృషి చేయాలి : ఆర్ఎస్ఎస్

ధన్వాడ, డిసెంబరు 31 : ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశ ధర్మ రక్షణకు కృషి చేయాలని ఆర్ఎస్ఎస్ విభాగ్ సేవా ప్రముఖ్ కె.వెంకటేష్ కోరారు. ఆదివారం సాయంత్రం స్థానికంగా నిర్వహించిన ఆర్ఎస్ఎస్ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. హిందూ ధర్మం గురించి మాట్లాడితే మతతత్వ వాదులంటున్నారని, కానీ హిందువులు మైనార్టీగా ఉన్న హైదరాబాద్ పాత బస్తీలోనే మత కలహాలు చోటు చేసుకుంటున్న విషయాన్ని సభ్య సమాజం గుర్తించాలన్నారు.

కంప్యూటర్ మిథ్యేనా...

▶▶ బోధకులు లేక కుంటు పడుతున్న కంప్యూటర్ విద్య

▶▶ పట్టించుకోని అధికారులు



నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

దేవరకద్ర, డిసెంబరు 31: విద్యాబోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చే క్రమంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాలలకు సమకూర్చిన కంప్యూటర్లు నిరుపయోగంగా మారుతున్నాయి. బోధకులు లేకపోవడం నిర్వాహణ నిధులు సమకూర్చక పోవడంతో నియోజకవర్గ పరిధిలో ఎంపిక చేసిన ఉన్నత పాఠశాల్లో కంప్యూటర్లు మూలకుచేరాయి. ప్రైవేట్ పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుంచి కంప్యూటర్ విద్యాబోధన కొనసాగుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వ పరంగా కనీసం ఉన్నత పాఠశాలల్లోనైన కంప్యూటర్ల ద్వారా విద్యాబోధన నిర్వహించాలనే లక్ష్యంతో సమకూర్చిన కంప్యూటర్లు అలంకరణ ప్రాయంగా మారాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కొరవడుతుంది. ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లు ఏర్పాటు చేసిన తరగతులు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన సంస్థ బృందం నుంచి తప్పుకుంది. విద్యాశాఖ నుంచి చెల్లింపులు సకాలంలో జరగకపోవడం, విద్యుత్ చార్జీలు పెరుకుపోవడంతో, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వంటి కారణాలతో ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ల ద్వారా విద్యా బోధన కుంటుపడింది.

మరమ్మతుకు నోచుకోక...

నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు మూడేళ్లగా వినియోగించడంలేదు. దీంతో కంప్యూటర్ విద్యకు బోధకులు లేక అవి పూర్తిగా మరమ్మతుకు గురయ్యాయి. ఒక్కోక్క పాఠశాలలో 8 నుంచి 10 కంప్యూటర్లు మూలనపడి ఉన్నాయి.

తరగతులు ప్రారంభించాలి



పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నా నేర్చుకోలేని పరిస్థితి నెలకొంది. రాబోయే కాలంలో ప్రతి పోటీ పరీక్ష కంప్యూటర్‌లోనే నిర్వహించ నున్న నేపథ్యంలో మా పాఠశాలలో కంప్యూటర్ గది ప్రారంభించాలి.

-రవి, విద్యార్థి

కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది



పాఠశాలలో కంప్యూటర్లను ఏర్పాటు చేశారు కాని బోధించే వారు లేరు. కంప్యూటర్ నేర్చుకోవాలన్న తపన పోతుంది. అధికారులు శిక్షకులను నియమిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

- శేఖర్, విద్యార్థిని

న్యూఇయర్‌కు నాటుకోడికి డిమాండ్

● మాంసం, మందు కొనేందుకు ఎగబడిన జనం



నాటుకోళ్లను విక్రయిస్తున్న యువకుడు

భూత్పూర్, డిసెంబర్ 31: నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవడానికి యువకులు, మందు ప్రియులు, సామాన్య జనులు ఆదివారం ఎక్కడ చూసినా మాంసం, ఇతర తినుబండారాలు కొనేందుకు ఉదయం నుంచే దుకాణాల ముందు క్యూకట్టారు. ఇది ఇలా ఉండగా ఆదివారం భూత్పూర్‌లో సంత ఉండడంతో చాలా ప్రాంతాల నుంచి నాటుకోళ్ళు తీసుకొచ్చి విక్రయించారు. నాటుకోడి ధర కిలో రూ. 350 నుంచి 500ల దాకా పలికింది. ఇది ఇలా ఉంటే న్యూయర్ కేక్ కొనుగోలు చేయడానికి యువత పెద్దగా సందడి కనిపించలేదు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది న్యూయర్ సెలబ్రేషన్‌కు నూటికి 90శాతం తగ్గిందని చెప్పుకోవచ్చు. ఏది ఏమైనా పోలీసులు హెచ్చరించిన ముందు జాగ్రత్త భయంతో యువకులు మందు, విందు కార్యక్రమాలకు సుదూర ప్రాంతాలను ఎంచుకున్నారు.

క్రికెట్ కిట్ అందించిన ఎమ్మెల్యే ఆల

మూసాపేట, డిసెంబరు 31: మండలంలోని నిజాలాపూర్ గ్రామ యువకులకు ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి క్రికెట్ కిట్లను బహూకరించారు. గతంలో ఎమ్మెల్యే గ్రామానికి వచ్చిన సందర్భంగా స్థానిక యువకులు తమకు క్రికెట్ కిట్ ఇవ్వాలని కోరారు. దీంతో ఆదివారం తన స్వగృహంలో యువకులకు క్రికెట్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇంద్రయ్యసాగర్, యువకులు పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి'

ధన్వాడ, డిసెంబరు 31: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కార్యదర్శి శైలజ సమాచార హక్కు చట్టం ప్రకారం పంచాయతీ సమాచారం ఇవ్వడం లేదని, ఆమెపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే వినియోగాఫోరంలో కేసు వేస్తామన్నారు.

మారుమోగిన అయ్యప్ప నామస్మరణ

మిడ్జిల్, డిసెంబరు31 : మండల కేంద్రంలోని జెడ్పీటీసీ హైమావతిబాల్‌రెడ్డి గృహం లో నిర్వహించిన అయ్యప్పపడిపూజ కార్యక్రమాన్ని సంబాశివ గురుస్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం, పూలాభిషేకంతో పాటు పలు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి విగ్రహాన్ని మన్నెం బాల్‌రెడ్డిగురుస్వామి ఊరేగింపు నిర్వహించారు. పద్దెనిమిది పడి మెట్ల పూజ కార్యక్రమాన్ని వైభోవపేతం నిర్వహించారు. అయ్యప్పపూజ సందర్భంగా అయ్యప్పస్వాములు పలురకాల భక్తి గీతాలను అలపించారు. అయ్యప్పపడి పూజ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్, ఎంపీటీసీ సరోజయాదయ్య, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాసులు, ఆయ్యప్పరెడ్డి, నర్సింహ్మారెడ్డి, అయ్యప్పస్వాములు .శంకర్, ప్రదీప్ రెడ్డి, శివగౌడ్, రామవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, రామవేందర్, మహేష్, పోషయ్య, శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

సీసీకుంట మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	-9000101476
ఎంపీడీఓ	- 8008901051
ఈఓ పీఆర్‌డీ	-8008366833
మెడికల్ ఆఫీసర్	-9494017618
ఎంఈఓ	- 7702775334
వీఏఓ	-7702771368
ఏఓ	-7288894322
ఏఈఆర్‌డబ్ల్యూఎస్	9440588033
ఏఈ పీఆర్	-9515384477
ఏఈ ఎలక్ట్రిసిటీ	-9440813446
ఎస్ఐ	- 9490619618
ఏపీఎం(ఐకేపీ)	- 8790990647
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9603699379
ఎంసీఓ	- 9441627173
ఏపీఓ(ఈజీఎస్)	- 7095505265
వార్డెన్ బీసీ హాస్టల్	9494269391
వార్డెన్ ఎస్సీ హాస్టల్	9908532492
ఎస్ఓ (కేజీబీవీ)	- 8985728607

కూరగాయల ధరలు



పచ్చిమిర్చి	40	కాకరకాయ	60
టమాట	08	చౌవులకాయ	60
వంకాయ	40	ఆలుగడ్డ	30
క్యారట్	80	ఉల్లిగడ్డ	50
బెండకాయ	40	క్యాప్సికమ్	60
బీరకాయ	60	దొండకాయ	40

'ఈ-పాస్ యంత్రాలతోనే ఎరువులు'

కోయిలకొండ రూరల్, డిసెంబరు 31 : ఎరువులను విక్రయించే డీలర్లు సోమవారం నుంచి తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రాల ద్వారానే అమ్మాలని మండల వ్యవసాయాధికారి రాజేందర్ అగర్వాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక సహకార సంఘంతో పాటు ఎరువుల డీలర్లకు 6 ఈ-పాస్ యంత్రాలను అందించామన్నారు. డీలర్లకు వాటిని ఎలా ఉపయోగించాలో శిక్షణ కూడా ఇచ్చామన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో వారి వద్ద నుంచి తప్పనిసరిగా వేలిముద్రలను తీసుకోవాలని సూచించారు. లేదంటే సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షిప్త వార్తలు

విహార యాత్రకు పాఠశాల విద్యార్థులు

ధన్వాడ, డిసెంబరు 31 : మండలంలోని కంసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం విహార యాత్రకు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని గోల్కొండ, చార్మినార్, జూపార్క్‌లను తిలకించేందుకు విద్యార్థులు ప్రత్యేక వాహనంలో ఉపాధ్యాయులతో కలిసి వెళ్లారు.

శబరి మలైకు అయ్యప్ప స్వాములు..

ధన్వాడ, డిసెంబరు 31 : పాతపల్లి, ధన్వాడ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు ఆదివారం శబరి మలైకు తరలివెళ్లారు. అంతకుముందు వారు ధన్వాడ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. శబరికి వెళ్లిన వారికి వేణుగోపాల్, భీమన్నగౌడ్, శ్రీనివాసులు ఇరుముడులు కట్టి వీడ్కోలు పలికారు. వెళ్లిన వారిలో జట్రం గోవర్ధన్ గౌడ్, ఎర్రగుంట్ల శ్రీనివాసులు, ఓడెప్ప, కవి, నర్సింహ తదితరులున్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ధన్వాడ, డిసెంబరు 31 : స్థానిక ఆపస్‌పల్లి వీధిలో ఉన్న బీజేపీ నాయకుడు కుర్వఎర్రప్ప స్వగృహంలో ఆదివారం అయ్యప్పస్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్పలకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వాములు మరికల్ అయ్యప్ప, వేణుగోపాల్, శ్రీనివాస్‌గౌడ్, శివారెడ్డి, మాకం సురేందర్, మల్లేష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు ఉదయభాను, విజయ్‌కుమార్, మోనప్ప, గడ్డమీది మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి'

ధన్వాడ, డిసెంబరు 31 : మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కార్యదర్శి శైలజ సమాచార హక్కు చట్టం ప్రకారం పంచాయతీ సమాచారం ఇవ్వడం లేదని, ఆమెపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మండల పరిషత్ అధికారులు స్పందించి న్యాయం చేయకుంటే వినియోగఫోరంలో కేసు వేస్తామన్నారు.

'పర్యాటక ప్రదేశాలను ప్రభుత్వం గుర్తించాలి'



ఖిలాగుట్టపై ఫిరంగిని పరిశీలిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కోయిలకొండ రూరల్, డిసెంబరు 31 : మండల కేంద్రంలో ఎంతో చారిత్మకమైన కట్టడాలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయాలని ట్రస్టింగ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కోరారు. ఆదివారం వారు శ్రీరాంకొండ, ఖిలా గుట్టలను సందర్శించి మాట్లాడారు. ఖిలా గుట్టపై గల కోయిలరాజు పరిపాలనలో నిర్మించిన కట్టడాలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తే పర్యటక కేంద్రంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మధుసూదన్, ప్రేమ్‌కుమార్, జనార్దన్, రమేష్‌గౌడ్, రాజేష్, కోయిలకొండ మాజీ సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ ధర్మ రక్షణకు కృషి చేయాలి : ఆర్‌ఎస్‌ఎస్

ధన్వాడ, డిసెంబరు 31 : ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు దేశ ధర్మ రక్షణకు కృషి చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ విభాక్ సేవా ప్రముఖ్ కె.వెంకటేష్ కోరారు. ఆదివారం సాయంత్రం స్థానికంగా నిర్వహించిన ఆర్‌ఎస్‌ఎస్ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడారు. హిందూ ధర్మం గురించి మాట్లాడితే మతతత్వ వాదులంటున్నారని, కానీ హిందువులు మైనార్టీగా ఉన్న హైదరాబాద్ పాత బస్తీలోనే మత కలహాలు చోటు చేసుకుంటున్న విషయాన్ని సభ్య సమాజం గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉదయభాను, నీరటి నారాయణ, మందిపల్లి రవి, వై.అనిల్‌కుమార్, రాజేష్, చక్రవర్ధన్, శ్రీధర్, నాగరాజు, లక్ష్మీనారాయణ, కార్తీక్, విజయ్ భార్గవ్, నర్సిములు, నరేందర్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి టీఆర్‌ఎస్ నేతల పరామర్శ

కోయిలకొండ, డిసెంబరు 31 : మండలంలోని ఆచార్యపూర్ సర్పంచ్ శంకరమ్మ కుటుంబాన్ని ఆదివారం టీఆర్‌ఎస్ నాయకుడు శివకుమార్‌రెడ్డి పరామర్శించారు. సర్పంచ్ కుమారుడు నక్క నారాయణ(28) వారం క్రితం గుండె నొప్పితో మృతి చెందాడు. ఆ కుటుంబానికి టీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. శివకుమార్‌రెడ్డి వెంట గోపాల్‌గౌడ్, శౌర్యానాయక్, నారాయణ, విఠల్ తదితరులున్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో..

రాస్తారోకో

- గన్ మెన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- పేటలో బీకేఎస్ నాయకుల ఆందోళన
- పలు పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు



దామరగిద్దలో రాస్తారోకో చేస్తున్న రైతు సంఘం నాయకులు, వత్తుగుండ్ల గ్రామస్థులు

దామరగిద్ద, డిసెంబరు 31 : మండలంలోని వత్తుగుండ్లకు చెందిన రైతు రఘువీర్‌పై దాడి చేసిన కలెక్టర్ గన్ మెన్ లతో పాటు ఇందుకు కలెక్టర్, సబ్ కలెక్టర్‌లను బాధ్యులు చేస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆ గ్రామస్థులు, రైతు సంఘం నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఉన్న సమయంలో గన్ మెన్లు రైతుపై దాడి చేయడం సరి కాదన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు, గిట్టుబాటు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రాస్తారోకోను విరమింపజేశారు. రైతు కుటుంబానికి తమ సంఘం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్, జోషి, వత్తుగుండ్ల గ్రామస్థులు పాల్గొన్నారు.



నారాయణపేటలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

'ఉన్నతాధికారులను బాధ్యులు చేయాలి'

నారాయణపేట రూరల్, డిసెంబరు 31 : దామరగిద్ద మండలంలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన రైతు రఘువీర్‌పై దాడిచేసిన గన్ మెన్ లపై చర్యలు తీసుకొని ఇందుకు కలెక్టర్, సబ్ కలెక్టర్ బాధ్యులను చేయాలని నారాయణపేట సత్యనారాయణ చౌరస్తాలో బీకేఎస్ ఆధ్వర్యంలో దర్నా చేపట్టారు. ధర్నానుద్దేశించి బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకోబా, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్, సీపీఎం నాయకుడు బల్‌రాం, బీజేపీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు బోయ లక్ష్మణ్, గోపాల్ యాదవ్‌లు మాట్లాడుతూ రైతుపై దాడి చేసిన గన్ మెన్ లతో పాటు కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై చర్యలు తీసుకునేంత వరకు ఆందోళనలు ఆగవని హెచ్చరించారు. కార్యక్రమంలో అనంత్ రెడ్డి, అశోక్, యాబన్న చౌద్రి, మార్కండేయ, గోవిందప్ప, రాఘవేందర్‌రెడ్డి, కుంటిమారి అశోక్ తదితరులున్నారు.

'బీసీలు ఎన్నికలకు సిద్ధం కావాలి'



జిల్లా అధ్యక్షుడిని సన్మానిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు

మరికల్, డిసెంబరు 31 : రానున్న స్థానిక ఎన్నికలకు బీసీలు సిద్ధం కావాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని పస్పుల గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు అన్ని స్థానాలకు పోటీ చేయాలన్నారు. 34 శాతం రిజర్వేషన్ తో పాటు జనరల్ స్థానాలకూ పోటీ చేయాలని కోరారు. 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీసీ కులాలకు 54శాతం రిజర్వేషన్ ను రాజకీయ పార్టీలు కల్పించాలన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్ వాటాను చేర్చాలన్నారు. బీసీలకు బీసీలే ఓటు వేయాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అప్పుడే అధిక శాతంలో గెలుపొందేందుకు అవకాశముంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, రైతులను అధికారులు భయ పెట్టిస్తున్న విషయాన్ని తెలుసుకునేందుకే వీటి ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. అంతకుముందు మండలంలోని తీలేర్ గ్రామానికి చెందిన రాజును సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. వీరిద్దరిని స్థానిక నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండుయాదవ్, ఆచారి, శ్రీనివాస్, రామాంజనేయులుగౌడ్, వెంకటేష్, కృష్ణయ్య, లింగంగౌడ్, రాముగౌడ్, ఎల్లప్ప, అంజనేయులు పాల్గొన్నారు.

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

'సేవా కార్యక్రమాల్లో ముందుండాలి'



గాంధీ విగ్రహన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ధన్వాడ, డిసెంబరు 31 : ఆర్యవైశ్యులు, వాసవీ క్లబ్ సభ్యులు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని క్లబ్ జిల్లా గవర్నర్ జూలురి రమేష్ కోరారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గాంధీజీ జాతి గర్వించదగ్గ నాయకుడని, ఆయన విగ్రహాన్ని ఇక్కడివారు కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ డిప్యుటీ గవర్నర్ గుంత నరహరి, మండల అధ్యక్షుడు సుంకు ఉమేష్‌కుమార్, వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, సర్పంచ్ ఇందిర, ఎంపీటీసీలు మల్లయ్య, రాజేశ్వరి, కో-ఆప్షన్ రహమాన్ ఖాన్, డైరెక్టర్ సుదీప్‌కుమార్‌రావు, ఎస్‌ఎంసీ చైర్మన్ నాగరాణి, ఉప సర్పంచ్ కట్టా సురేష్‌కుమార్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్.కృష్ణ, కె.రమేష్, ఎం.వెంకటేష్ గుప్తా, శ్రీధర్, నాయకులు అబ్దుల్ రహమాన్, నరహరి, మాకం సురేందర్, పాలాది సతీష్, కాపర్తి చంద్రశేఖర్, బద్రి నారాయణ, రాజేశ్వర్, సుంకు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

'ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించాలి'

కోయిలకొండ రూరల్, డిసెంబరు 31 : మండలంలోని రైతులు తమ వ్యవసాయ బోర్ల వద్ద ఉన్న ఆటోమెటిక్ స్టాటర్లను వెంటనే తొలగించాలని విద్యుత్ శాఖ ఏఈ రామాంజనేయులు సూచించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోమవారం నుంచి 24 గంటల విద్యుత్ ను వ్యవసాయ పనుల కోసం అందించనున్నట్లు పేర్కొన్నారు. మండలం అటవి ప్రాంతానికి దగ్గరగా ఉన్నందు వల్ల పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను తొలగించేందుకు చొరవ చూపాలన్నారు. ఎవరైన తొలగించకుండా ఉంటే మాత్రం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్రైమ్ వార్తలు

పత్తి ట్రాక్టర్ బోల్తా

▸▸ ఎంపీటీసీకి తీవ్ర గాయలు



బోల్తా పడిన లారీ

చారకొండ, డిసెంబరు 31: నాగర్‌కర్నూల్‌జిల్లా చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో ఆదివారం అధిక లోడుతో వెళ్లుతున్న పత్తి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సమయంలో బస్‌స్టాప్ వద్ద నిలుచున్న కాంగ్రెస్ ఎంపీటీసీ సభ్యురాలు నాయిని చరిత, ఆమె ఇద్దరి కూతుళ్లకు పత్తి పడి తీవ్ర గాయలయ్యాయి. జూపల్లి గ్రామానికి చెందిన పత్తి వ్యాపారి భిక్షపతి యాదవ్‌కు చెంది న ఈ ట్రాక్టర్ పత్తిని తరలిస్తుండగా ఈ ఘటన జరిగింది. గ్రామస్తులు వెంటనే వారిని కల్వకుర్తి పట్టణంలోని ప్రజావైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్సకోసం హైదరాబాదుకు తరలించామని కుటుంబ సభ్యులు తెలిపారు.

చెరువులో పడి మహిళ మృతి



మృతి చెందిన పుట్ట అలివేలు

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 31: చెన్నపురాంపల్లి గ్రామానికి చెందిన పుట్ట అలివేలు(48) అనే మహిళ శనివారం సాయంత్రం గ్రామ సమీపంలోని చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. ఎస్‌ఐ నరేష్ తెలిపిన ప్రకారం బట్టలు ఉతకాడానికి చెరువుకు వెళ్లింది. బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తున కాలు జారి చెరువులో పడింది. రాత్రి అయినా ఆమె ఇంటికి రాక పోవడంతో ఆమె భర్త వెంకట్‌స్వామి చుట్టుపక్కల వెతికాడు. చివరకు చెరువు దగ్గరకు వెళ్లి చూడగా శవమై కనిపించింది. భర్త ఫిర్యాదు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొల్లాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. మృత్తురాలికి ఇద్దరు కుమారులు, కూతురు ఉంది.

మహిళ ఆత్మహత్యాయత్నం

పదర, డిసెంబరు 31: ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మాచర్ల అలివేలు అనే మహిళ మనస్తాపంతో ఆదివారం ఆత్మహత్యాయత్నం చేసుకుంది. కుటుంబ తగాదాలతో మనస్తాపానికి గురై ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో ఆమెను ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నట్లు సమాచారం. వివరాలు తెలియాల్సి ఉంది.

12 కేజీల గంజాయి పట్టివేత

▸▸ ఐదుగురిపై కేసు నమోదు

గద్వాల క్రైం, డిసెంబరు 31: జోగుళాంబ గద్వాల జిల్లాలో మల్దకల్, శాంతినగర్ మండలాల్లో గంజాయి దాడులు నిర్వహించగా.. 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదుచేసినట్లు డీఎస్పీ సురేందర్‌రావు తెలిపారు. ఆదివారం రాత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం అర్ధరాత్రి వడ్డేపల్లి మండలం, తనగల గ్రామానికి చెందిన బోయ ఉమాపతి విఠలాపురం నుంచి మల్దకల్‌కు ద్విచక్ర వాహనంపై 3కేజిల 150 గ్రాములను తీసుకెళుతుండగా అనుమానించి పట్టుకున్నట్లు చెప్పారు. అలాగే ఇతని సమాచారం మేరకు ఆదివారం చిప్పదొడ్డి గ్రామంలోని కుమ్మరి రంగన్న వ్యవసాయ పొలంలో సాగు చేస్తున్న 12 గంజాయి చెట్లను, బోయ నాగన్న దగ్గర 2కేజీల 150 గ్రాముల గంజాయితో పట్టుకున్నామన్నారు. వావివాల గ్రామంలోని పరుశరాముడి వ్యవసాయ పొలంలో 13 గంజాయి చెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

వడ్డేపల్లి మండలం, తనగాల గ్రామానికి చెందిన సందెపోగు ఆంజనేయులు దగ్గర ఆరున్నర కేజిల గంజాయిని ఉన్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. ఇందులో ఇద్దరిని ఆదివారం రిమాండ్‌కు తరలించామని.. మిగిలిన వారిని రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, మల్దకల్ ఎస్‌ఐ నవీన్ సింగ్ తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వారం రోజుల క్రితం ప్రమాదంలో తీవ్ర గాయాలు

పదర, డిసెంబరు 31: మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామానికి చెందిన చెంచు గురవయ్య(50) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వారం రోజుల క్రితం అటవీ ఉత్పత్తుల సేకరణ కోసం చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారీ కింద పడి గాయపడ్డాడు. అతనిని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య గతంలోనే మరణించింది. కూతురు ఉంది.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

పెబ్బేరు, డిసెంబర్ 31: మండలంలోని సూగూరు గ్రామంలో ఆదివారం ఓ యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సూగూరు గ్రామానికి చెందిన కరుణం ప్రభాకర్‌రావు కుమారుడు కిరణ్(30) ఇంట్లో ఆదివారం అనుమానాస్పదంగా మృతి చెందాడు. కిరణ్ వద్ద కొంతమంది వ్యక్తులు భూమి కొనుగోలు చేశారు. అయితే విషయంలో వారిరువురు మధ్య వాదనలు కొనసాగుతున్నాయి. కోర్టులో కేసు కూడా నడుస్తోంది. అయితే కిరణ్ మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. భూమి కొనుగోలు చేసిన వ్యక్తులు బెదిరింపులకు పాల్పడడంతో కిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడా లేక కిరణ్‌పై విష ప్రయోగం చేశారా అనే అనుమానాలను వ్యక్తం చేశారు. పోలీసులకు సైతం వారు ఫిర్యాదు చేశారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

దామరగిద్ద, డిసెంబరు 31: మండలంలోని వత్తుగుండ్ల గ్రామంలో శనివారం కలెక్టర్ గన్‌మెన్లు అదే గ్రామానికి చెందిన రైతు రఘువీర మధ్య జరిగిన ఘర్షణ జరిగింది. ఈ దాడిపై ఇరువర్గాలు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గన్ మెన్ల ఫిర్యాదు మేరకు రఘువీర, సోదరుడు శివ వీరారెడ్డితో పాటు మరి కొందరిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ నరేష్ చెప్పారు. రైతు గన్ మెన్లపై చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వీఆర్‌ఏపై దాడికి యత్నం

సెలవు రోజు ఎలా అడ్డుకుంటావ్?

నిలదీసిన ఇసుక మాఫియా

నారాయణ పేట, డిసెంబరు 31: అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను ఆదివారం స్థానిక వల్లంపల్లి మార్గంలో వీఆర్‌ఏ రమేష్ అడ్డుకున్నారు. ఈ సమయంలో డ్రైవర్లు బెదిరింపులకు పాల్పడి దాడికి యత్నించారు. అనంతరం ట్రాక్టర్లను అక్కడినుంచి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏ మాట్లాఆరు. వల్లంపల్లి నుంచి ఇసుకను అక్రమంగా రెండు ట్రాక్టర్లలో పేటకు తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో అక్కడికి వెళ్లినట్లు వీఆర్‌ఏ చెప్పాడు. సెలవు రోజు ఎలా అడ్డు కుంటావంటూ తనను నిలదీశారని వాపోయారు. పేట పరిసర గ్రామాల నుంచి అనునిత్యం చీకటి పడితే చాలు దర్జాగా ఇసుక అక్రమ రవాణా పేటకు జరుగుతుంది. రోజు రోజుకు ఇసుక అక్రమ రవాణా పెరగడంతో పాటు మాఫియా ఆగడాలు పెట్రెగి పోతున్నా పట్టించు కునేవారు కరువయ్యారు.

రైతు బాంధవుడు కేసీఆర్

▸▸ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ ▸▸ నిరంతర విద్యుత్ తో రైతుల్లో ఆనందం

గద్వాల టౌన్, డిసెంబరు 31: దేశంలో ఎక్కడా లేనిరీతిలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి.. బడుగుల ఆశాజ్యోతిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని జడ్పీచైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనవరి 1వ తేది నుంచి నిరంతర విద్యుత్‌ను అందిస్తూ.. రైతు బాంధవుడయ్యాడని కొనియాడారు. కులవృత్తులను ఆదరిస్తూ.. అన్ని రకాల వారికి తోడ్పాటునందిస్తున్న ముఖ్యమంత్రికి ఆయా వర్గాల ప్రజల ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు అర్థంలేని ఆరోపణలతో గగ్గోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యుత్ ఉత్పత్తి తమ ఘనతనే అని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు గతంలో విద్యుత్ కోతలు ఎందుకు విధించారో ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. జిల్లాల పునర్విజనతో పాలన ప్రజలకు మరింత చేరువ అయ్యిందన్నారు. ప్రాజెక్టుల పూర్తికోసం మంత్రి హరీశ్‌రావు అక్కడే బసచేయడం వ్యవసాయ రంగం పట్ల టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. 2018 ఖరీఫ్ సీజన్ నుంచి రైతుల సాగు వ్యయంకోసం ఎకరాకు రూ.4వేలు అందజేయనున్నట్లు చెప్పారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల అదృష్టం అన్నారు. నిరంతర విద్యుత్ ప్రారంభిస్తున్నందున రైతులు ఆటో స్టార్టర్లను వెంటనే తొలగించుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణకోసం ప్రభుత్వానికి సహకారం అందించాలన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో టిఆర్‌ఎస్ విజయం తథ్యమని స్పష్టం చేశారు. గద్వాలలో కాంగ్రెస్ ఓటమికోసం ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నామని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే డి.కె.అరుణ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొడుతున్నందునే తనపై నిందారోపణలు చేస్తున్నారన్నారు. గద్వాలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు తామంతా ఏకమౌతామని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కండి

▸▸ అయ్యప్ప మాలధారులకు ఎమ్మెల్సీ కసిరెడ్డి వినతి

కల్వకుర్తి అర్బన్, డిసెంబరు 31: అయ్యప్ప మాలధారులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పేపర్ కవర్లను వాడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం ఉద్యమంలా కొనసాగిందని పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని అయ్యప్ప సన్నిధిలో ఆదివారం అయ్యప్ప మాలధారులు మహా పడి పూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఇరుముళ్లతో శబరికి బయలుదేరారు. ఈ పూజలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. నియమ నిష్ఠలతో స్వామిని కొలవడం గొప్ప విషయమని కొనియాడారు. అయ్యప్పస్వాములు పేపర్ కవర్లను వాడడం వల్ల శబరిమలై పరిశుభ్రంగా ఉంటుందన్నారు. అయ్యప్పస్వాములు ఇరుముళ్లతో బయలుదేరుతుండగా వారివారి కుటుంబసభ్యులు ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భక్తులకు శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవ్‌కుమార్‌లు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు శ్రీను, పాండు, హరికిషన్ రెడ్డి, పలువురు స్వాములు, కల్వకుర్తి మాజీ సర్పంచులు ఆనంద్‌కుమార్, సుదర్శన్ రెడ్డి, ఎంపిపి రామేశ్వరమ్మ, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.



అయ్యప్ప పూజల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ధ్యానం ఆరోగ్యానికి ఔషధం

- ధ్యాన గురువు సుభాష్ పత్రీజీ
- ముగిసిన ధ్యాన మహాసభలు

కల్వకుర్తి అర్బన్, డిసెంబర్ 31 : ధ్యానమే ఆరోగ్యానికి ఔషధం లాంటిదని ప్రముఖ ధ్యాన గురువు సుభాష్ పత్రీజీ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ సమీపంలో మహేశ్వర మహాపిరమిడ్‌లో 13 రోజులుగా నిర్వహించిన ధ్యాన మహాసభలు ఆదివారం ముగిశాయి. ధ్యాన గురువు పత్రీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథ్, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్, ధ్యానులు హాజరై ధ్యానం చేశారు. అనంతరం పత్రీజీ మాట్లాడుతూ శాకాహారం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ధ్యానంతో మనిషిలో ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. పిరమిడ్ ప్రాంగణంలో వివిధ నిర్మాణాలకు పత్రీజీ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, ధ్యానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పిరమిడ్ ప్రాంగణంలో భూమిపూజ చేస్తున్న పత్రీజీ, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

[redacted] వార్తలు

జాతీయస్థాయి ట్రెక్కింగ్‌కు బాదేపల్లి విద్యార్థి



విద్యార్థి అశోక్

జడ్చర్ల అర్బన్, డిసెంబరు 31: మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అశోక్ జాతీయస్థాయి ట్రెక్కింగ్‌కు ఎంపికయ్యాడని ఎన్‌సీసీ అధికారి రఘు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి 13వరకు అస్సాం రాష్ట్రంలోని దీప్‌ఘడ్ గ్రామ అటవీ ప్రాంతంలో నిర్వహించే పర్వతారోహణ క్యాంప్‌లో పాల్గొననున్నాడని పేర్కొన్నారు. విద్యార్థి ఎంపికపై హెచ్‌ఎం మంజులాదేవి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

తప్పని పింఛన్ కష్టాలు



జడ్చర్లలోని పోస్టాఫీసు ముందు గుమిగూడిన లబ్ధిదారులు

జడ్చర్ల అర్బన్, డిసెంబరు 31: పింఛన్ దారుల కష్టాలు తీరడంలేదు. రోడ్డు వారగా అక్కడింత మంది, ఇక్కడింత మంది కూసున్నోళ్లను చూసి ఏదో జరిగిందనుకుంటే పొరపాటే. వీళ్లంతా ప్రభుత్వం అందించే రూ.500, వేయి పింఛన్ లబ్ధిదారులు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలోని పోస్టాఫీసు ద్వారా ప్రతి నెల 10, 15 తారీఖు మధ్య వీళ్లకు పింఛన్ అందేది. ఈ సారి డిసెంబర్ నెల మరీ ఆలస్యమైంది. దీంతో 31వ తేది ఆదివారం పింఛన్ లు ఇస్తుండటంతో 4గ్రామాల లబ్ధిదారులు వచ్చి ఇలా పడిగాపులు కాస్తున్నారు. అందరు ఒకే సారి రావటం, పంపిణీ చేసేది ఒక్కరేకావటంతో ఉదయం వచ్చి సాయంత్రం వరకు తిండీ తిప్పలు లేక చాలా మంది ఇబ్బంది పడ్డారు.

మంత్రి హరీశ్ రావును కలిసిన టీఆర్ఎస్ నేత



మంత్రి హరీశ్ రావును కలిసిన టీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్

బిజినేపల్లి డిసెంబర్31: భారీనీటిపారుదల శాఖమంత్రి హరీశ్ రావును టీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్‌లో ఆయన నివాసంలో ఆదివారం కలిశారు. మండలంలో కేఎల్ఐ కాలువ ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరందించాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కేఎల్ఐ కాలువ డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్, స్ట్రక్చర్స్ పెండింగ్‌లో ఉన్నాయని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. ఆయనతోపాటు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్, నాయకుడు శ్రావణ్ తదితరులు ఉన్నారు.

అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ విజేత ఉదయ మెమోరియల్ హైస్కూల్ జట్టు



టోర్నమెంట్ విజేతగా నిలిచిన ఉదయ మెమోరియల్ హైస్కూల్ జట్టు

జడ్చర్ల, డిసెంబరు 31 : తులిప్ డేవిడ్‌రాజ్ మెమోరియల్ 4వ అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణానికి చెందిన ఉదయ మెమోరియల్ హైస్కూల్ జట్టు నిలిచింది. గత వారం రోజులుగా జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో జడ్పీహెచ్‌ఎస్ కారుకొండ జట్టుపై విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో ఉదయ మెమోరియల్ హైస్కూట్ జట్టు నిర్ణీత 12ఓవర్లలో 104 పరుగులు సాధించగా, జడ్పీహెచ్‌ఎస్ కారుకొండ జట్టు 12ఓవర్లలో 64 పరుగులు మాత్రమే చేసింది. దీంతో 40పరుగుల తేడాతో ఉదయ మెమోరియల్ హైస్కూల్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన టీం సభ్యులను ఆదివారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వీణాశివకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆంధ్రజ్యోతి
మహబూబ్‌నగర్


మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆంధ్రజ్యోతి
సోమవారం 1-1-2018





















January 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

February 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28			

March 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

April 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30					

May 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

June 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

July 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

August 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

September 2018						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29
30						

October 2017						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

November 2017						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

December 2017						
Su	Mo	Tu	We	Th	Fr	Sa
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30
31						

















రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్ రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018

ఫిల్మ్ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యార్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.

టీవీ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

Jr. Inter Botany

are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - fuctioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

మహబూబ్‌నగర్

 మ.రూరల్, హన్వాడ, గండీడ్

గండీడ్ మండల జేఏసీ తాత్కాలిక కమిటీ

గండీడ్, డిసెంబరు 31: మండల జేఏసీ తాత్కాలిక కమిటీ చైర్మన్‌గా జి.రాజేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలో పలువురు జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో తాత్కాలిక కమిటీని నియమించారు. కన్వీనర్‌గా పి.మహిపాల్‌రెడ్డి, పి.శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ రాములు, అంజి, కో-చైర్మన్ శంకర్‌గౌడ్, కో-కన్వీనర్ కేశవులును ఎన్నుకున్నారు.

మూడు కమ్యూనిటీ భవనాలు మంజూరు

▸▸ హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

హన్వాడ, డిసెంబరు 31: హన్వాడ మండలంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మూడు కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేయడంపై మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మున్నూర్, యాదవ, ఎస్సీ కమ్యూనిటి హాల్ నిర్మించేందుకు ఒక్కో భవన నిర్మాణానికి రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 30 లక్షలు మంజూరు అయినట్లు ప్రకటించడంతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు కొండ లక్ష్మయ్య మాట్లాడుతూ అభివృద్ధి చేసేవారికి సహకరించాలన్నారు. బీసీ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నాడు.

'బీసీలు ఎన్నికలకు సిద్ధం కావాలి'



జిల్లా అధ్యక్షుడిని సన్మానిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు

మరికల్, డిసెంబరు 31 : రానున్న స్థానిక ఎన్నికలకు బీసీలు సిద్ధం కావాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్య క్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని పస్పుల గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు అన్ని స్థానాలకు పోటీ చేయాలన్నారు. 34 శాతం రిజర్వేషన్ తో పాటు జనరల్ స్థానాలకూ పోటీ చేయాలని కోరారు. 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీసీ కులాలకు 54శాతం రిజర్వేషన్ ను రాజకీయ పార్టీలు కల్పించాలన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్ వాటాను చేర్చాలన్నారు. బీసీలకు బీసీలే ఓటు వేయాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అప్పుడే అధిక శాతంలో గెలుపొందేందుకు అవకాశముంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, రైతులను అధికారులు భయ పెట్టిస్తున్న విషయాన్ని తెలుసుకునేందుకే వీటి ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. అంతకుముందు మండలంలోని తీలేర్ గ్రామానికి చెందిన రాజును సంఘం జిల్లా అధ్యక్షుడి గా ఎన్నుకున్నారు. వీరిద్దరిని స్థానిక నాయకులు సన్మానించా రు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండుయాదవ్, ఆచారి, శ్రీనివాస్, రామాంజనేయులుగౌడ్, వెంకటేష్, కృష్ణయ్య, లింగంగౌడ్, రాముగౌడ్, ఎల్లప్ప, అంజనేయులు పాల్గొన్నారు.

'సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలి'



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ధన్వాడ, డిసెంబరు 31: ఆర్యవైశ్యులు, వాసవీ క్లబ్ స భ్యులు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని క్లబ్ జి ల్లా గవర్నర్ జూలురి రమేష్ కోరారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహా న్ని ఆదివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గాంధీజీ జాతి గర్వించదగ్గ నాయకుడని, ఆయన విగ్రహాన్ని ఇ క్కడివారు కాపాడుకోవా లని కోరారు. కార్యక్రమంలో క్లబ్ డిప్యు టీ గవర్నర్ గుంత నరహరి, మండల అధ్యక్షుడు సుంకు ఉమే ష్‌కుమార్, వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, సర్పంచ్ ఇందిర, ఎం పీటీసీలు మల్లయ్య, రాజేశ్వరి, కో-ఆప్షన్ రహమాన్ ఖాన్ , డైరెక్ట ర్ సుదీప్‌కుమార్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ నాగరాణి, ఉప సర్పం చ్ కట్టా సురేష్‌కుమార్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆ ర్.కృష్ణ, కె.రమేష్, ఎం.వెంకటేష్ గుప్తా, శ్రీధర్, నాయకులు అ బ్దుల్ రహమాన్ , నరహరి, మాకం సురేందర్, పాలాది సతీష్, కాపర్తి చంద్రశేఖర్, బద్రి నారాయణ, రాజేశ్వర్, సుంకు నర్సి ములు తదితరులు పాల్గొన్నారు.

ఇది రోడ్డేనా..?

▸▸ ముళ్ల పొదలతో నిండిన వెన్నచెడ్ చెరువు కట్టపై దారి
▸▸ బాగుచేయాలని కోరుతున్న ప్రజలు

గండీడ్, డిసెంబరు 31: మండల పరిధిలోని వెన్నచెడ్ చెరువుకట్ట మీదుగా జకులపల్లికి వెళ్లే రోడ్డు పరిస్థితి దారుణంగా తయారైంది. సంవత్సరాలు కావస్తున్నా పట్టించుకునే వారు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం రోడ్ల కోసం నిధులు కేటాయిస్తున్నామని హామీలు గుప్పిస్తూ మారుమూల గ్రామాలకు సైతం తార్‌రోడ్లను వేస్తామని హామీలు ప్రకటిస్తున్నా ఇలాంటి రోడ్ల పరిస్థితి మాత్రం మారడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి రోడ్లపై సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఏనాడు దృష్టి సారించి వాటిని మెరుగుపరిచిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా వెన్నచెడ్ నుంచి జకులపల్లికి వెళ్ళే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. ముళ్ల పొదలతో మూసుకుపోయి అసలు ఇది రోడ్డేనా అన్న దుస్థితిలో ఉంది.

దీంతో ప్రయాణికులు ఆ రో డ్డుపై వెళ్ళాలంటే పడలేనిపాట్లు ప డుతున్నారు. వాహనదారులు రోడ్డు పై వెలుతుంటే ఏ ముళ్ళపొదలు కళ్ళకు కుచ్చుకుంటాయోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి రోడ్లపై అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టినట్లైతే ఎంతో మంది ప్రయాణికులకు మేలు జరుగుతుందని పలువురు కోరుతున్నారు.



ముళ్ళపొదలతో మూసుకుపోయిన వెన్నచెడ్ నుంచి జకులపల్లికి వెళ్ళే రోడ్డు

రోడ్డుపై వెళ్లాలంటే భయమేస్తుంది



మా గ్రామం నుంచి జకులపల్లికి వెళ్లాలంటే ముళ్లపొదలు ఎక్కడ తాకుతాయోనని భయం వేస్తుంది. దీంతోపాటు పెద్దపెద్ద గోతులు ఉండడం వల్ల వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇలాంటివి తొలగించి రోడ్డును మెరుగు పరిస్తే ఎంతో మంది ప్రయాణికులకు మేలు జరుగుతుంది.

- వజ్రపతి, వెన్నచెడ్

పట్టించుకునేవారే లేరు



ఇలాంటి రోడ్డును పట్టించుకునే వారే కరువయ్యారు. ఎన్నో రోజుల నుంచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఏనాడు అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. అత్యవసర సమయాల్లో జకులపల్లి మీదుగా పరిగి, ఇతర ప్రాంతాలకు ప్రయాణికులు వెలుతుంటారు. దీంతో వారు ఆ రోడ్డుపై వెళ్లాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

- పులీందరెడ్డి, వెన్నచెడ్

నూతన సంవత్సర వేడుకల్లో యువత

హన్వాడ, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకల్లో యువత బిజీగా మునిగిపోయారు. సాయంత్రం నుంచే కేక్‌లు కొనుగోలు చేసుకొని అర్థరాత్రి కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. 2018 సంవత్సరంలో అన్ని శుభాలే కలగాలని సంబరాలు జరుపుకున్నారు. హన్వాడలో ఈ సారి కేక్ బ్యాంక్‌లను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయిస్తున్నారు. మరికొంత మంది విందులతో 2017కు వీడ్కోలు పలికారు.

గండీడ్ మండలంలో...

గండీడ్, డిసెంబరు 31: నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెప్పేందుకు యువత, చిన్నారులు, ప్రజలు ఉత్సాహంతో ఆదివారం పలు కార్యక్రమాలను చేపట్టారు. నూతన సంవత్సరానికి కేక్‌ను కట్ చేసి స్వాగతం పలికేందుకుగాను జోరుగా కేకుల విక్రయాల కొనుగోళ్ళు జరిగాయి. మరికొందరు పలు తినుబండారాలతో ఉత్సాహంతో 2017 సంవత్సరానికి స్వస్తి చెప్పి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు పలు సంబురాలు జరుపుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు మండలంలోని మారుమూల గిరిజన తండాలతో సైతం జరుపుకున్నారు.



మహ్మదాబాద్‌లో కేకులు కొనుగోలు చేస్తున్న యువకులు

గండీడ్ మండల సర్పంచుల నంబర్లు

బల్సురగొండ	9603246976
చిన్నవార్వల్	9833176072
చౌదర్‌పల్లి	9704372897
గాదిర్యాల్	9553396359
గండీడ్	9490019163
జానంపల్లి	9441239085
జక్లపల్లి	9177150739
జిన్నారం	9848937355
జూలపల్లి	9701431812
కొమిరెడ్డిపల్లి	9959016408
కొండాపూర్	8501897534
మహ్మదాబాద్	7842558208
మంగంపేట్	9948843713
ముకర్లబాద్	9000184799
పగిడ్యాల్	9705639994
పెద్దవార్వల్	9553144348
రంగారెడ్డిపల్లి	8499820945
రుసుంపల్లి	9704759114
సల్కర్‌పేట	8096310980
షేక్‌పల్లి	9440007823
వెంకట్‌రెడ్డిపల్లి	8096508901
వెన్నచెడ్	9440094655

హన్వాడ మండల సర్పంచుల నంబర్లు

హన్వాడ	9440005876
ఇబ్రహీంబాద్	9618155796
వేపూర్	9963626996
పెద్దదార్‌పల్లి	9505558102
టంకర	9490696186
మాదారం	9573472775
తిరుమలగిరి	8978921035
కొత్తపేట్	9440351686
బుద్దారం	9494971061
గుడ్డి మల్కాపూర్	9441301607
నాయినోనిపల్లి	9705349004
కొనగట్టుపల్లి	9490127582
మునిమోక్షం	9505558102
గొండ్యాల	9951974444
కిష్టంపల్లి	9949105916
షేక్‌పల్లి	9502475268
అయోధ్యనగర్	9441922453
దాచకపల్లి	8978576491
సల్లోనిపల్లి	7416462418

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260

మక్తల్

'క్లబ్ సేవలు మరింత విస్తరించాలి'

మక్తల్‌టౌన్, డిసెంబరు 31: వాసవీ, వనితా, కేసీజీఎఫ్ క్లబ్ సేవలను నియోజకవర్గంలో మరింత విస్తరించాలని వాసవీక్లబ్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం ముందు నూతనంగా మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సేవలు మరింత విస్తరించి పేద ప్రజలు, విద్యార్థులను అన్నివిధాల ఆదుకొని క్లబ్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు. పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గుప్తా, డిప్యూటీ గవర్నర్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ
ట్యాంక్ పనుల ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఊట్కూర్, డిసెంబరు31: మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో ఆదివారం మిషన్ భాగీరథ నీళ్ళట్యాంక్ పనులను సర్పంచ్ సరోజనమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కుబేరాబేగం ప్రారంభించారు. గ్రామానికి చెందిన భాస్కర్ చే భూమి పూజను చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్న హన్మంతు, నాయకులు బొర్ర సలీం, గ్రామస్థులు మ్యాకల్ నర్సిములు, దండురాజు, ఖాశీం హుస్సేన్, ఇర్షాద్ పాషా, సిద్రాములు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇష్టాను సారం కుదరదు

- సిస్టం ప్రకారం పని చేయాలి
- విండో అధికారులపై ఎమ్మెల్యే చిట్టెం ఆగ్రహం



సీఈఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

నర్వ, డిసెంబరు 31: సింగిల్ విండో డైరెక్టర్లు గ్రామాల్లో తమ ఇష్టానుసారంగా కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం సరి కాదని, సిస్టం ప్రకారం పరిచేయాలని నర్వ విండో అధికారులపై ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారం నర్వ సింగిల్ విండోలో జరుగుతున్న కందుల కొనుగోలు కేంద్రంపై రైతులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో ఉదయం 11 గంటల ప్రాంతంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అదే సమయంలో ఖాళీ ట్రక్కులో గోనే సంచులను మరో కందుల విక్రయ కేంద్రానికి తరళిస్తుండగా ఎక్కడికి తీసుకెళ్తున్నారని అధికారులను ప్రశ్నించారు. కందుల తూకాలను పరిశీలించి క్వింటాలుకు రెండున్నర కిలోలు ఎందుకు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. మరో కాంటాను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. హమాలీలకు క్వింటాళుకు రూ.30 రైతుల వద్ద వసూలు చేస్తున్నారని పలువురు రైతులు చెప్పడంతో స్పందించిన మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్ ప్రభుత్వం తరపున రైతుకు క్వింటాళుకు రూ.30 హమాలీ చార్జి చెల్లిస్తోందని రైతులు ఎవరూ కూడా హమాలీలకు డబ్బులు చెల్లించవద్దని సూచించారు. వారం రోజులగా 253మంది నుంచి కందులను కొనుగోలు చేశామని, 12లారీల కందులను జిల్లా కేంద్రానికి పంపించామని సీఈఓ ఎమ్మెల్యేకు సమాదానమిచ్చారు. వీరికి డబ్బులు చెల్లించలేదని రైతులు ఎమ్మెల్యేకు తెలిపారు. సీఈఓకు నాలుగు రోజుల్లో రైతులకు డబ్బులు చెల్చించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, చిన్న హన్మంతు, రహీం పటేల్, హన్మంతన్ రెడ్డి, కిరణ్ ప్రకాష్‌రెడ్డి, శేఖర్‌యాదవ్, డైరెక్టర్ వెంకటయ్య, నాగిరెడ్డి, రామన్ గౌడ్, జనార్దన్, ఎంపీటీసీ సభ్యురాలు సంధ్య అయ్యన్న, కోఆన్షన్ ఫజల్, సతీష్‌గౌడ్, ఆయా గ్రామాల రైతులు, నాయకులు ఉన్నారు.

సినిమా గైడ్

మక్తల్
వెంకటరమణ : ఎంసీఏ
రాఘవేంద్ర : టూ కంట్రీస్
మద్దూర్
సత్యనారాయణ : ఆక్సిజన్
కోస్గి
శ్రీలక్ష్మి : ఎంసీఏ

మక్తల్‌లో
కిరాణ దుకాణాలపై దాడులు

మక్తల్‌రూరల్ డిసెంబరు31: మక్తల్‌పట్టణంలో గుట్కాలు విక్రయిస్తున్న కిరాణ దుకాణాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు మక్తల్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా ఎవరైనా గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నిషేధిత వస్తువులు అమ్మితే చర్యలు తప్పవన్నారు. ఈ మేరకు మక్తల్ పట్టణంలోని రెండు దుకాణాలపై దాడులు నిర్వహించి 45గుట్కాపాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఏడు శాతమున్న వారికి అధికారమా?

టీ మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ బి.చంద్రకాంత్



మాట్లాడుతున్న టీ మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ చంద్రకాంత్

మాగనూర్, డిసెంబరు 31: తెలంగాణ రాష్ట్రంలో ఏడు శాతమున్న వ్యక్తుల చేతుల్లోనే అధికారం కేంద్రీకృతమై ఉందని టీ మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ బి.చంద్రకాంత్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి పి.ఆంజనేయులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా చంద్రకాంత్ హాజరై మాట్లాడారు. తెలంగాణ సామాజిక న్యాయం సమగ్రాభివద్ధి ధ్యేయంగా టీ మాస్ ఫోరం ఏర్పాటు అయ్యిందన్నారు. సామాజిక మహిళ నాయకురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఈనెల 3న ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. జనవరి 11, 12 తేదీల్లో మండల కార్యాలయాల ముందు రిలే దీక్షలు జరపనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో కె.కృష్ణయ్య, మోనప్ప, మహ్మద్అలీ, ఆంజనేయులుగౌడ్, కుమ్మరి మారెప్ప, దాసరి శీను, ఎం.రవి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి

ఊట్కూర్, డిసెంబరు 31: దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామం వద్ద రోడ్డుపై కేజీవీల్స్‌తో వెళ్ళుతున్నాడనే ఉద్దేశంతో రైతుపై దాడి చేసిన జిల్లా కలెక్టర్ గన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న ధర్నా

నవాబ్‌పేట, డిసెంబరు 31: మండల పరిధిలోని విలీన గ్రామాలైన సాకలిపల్లి, కొత్తపల్లి, కన్మన్ కాల్వ, మరికల్, మల్కాపూర్ గామాలను ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో కలపాలని కోరుతూ గ్రామస్థులు వెంకటయ్య తదితరులు ఆందోళన చేపట్టారు.

పన్నులు రద్దు చేయడం గీత కార్మికులకు ఉపయోగం

జిల్లా గౌడ సంఘం నాయకుడు నాగేష్‌గౌడ్



మాట్లాడుతున్న పుజారి నాగేష్‌గౌడ్

ఊట్కూర్, డిసెంబరు 31: గీతకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చెట్టుకు పన్నును రద్దు చేసి, టీఎఫ్‌టీలను సొసైటీలుగా మార్చాలని నిర్ణయించడం గీతా కార్మికులకు ఎంతో ఉపయోకరమని జిల్లా గౌడసంఘం నాయకుడు పుజారి నాగేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని బిజ్వార్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కలవృత్తులకు అధిక ప్రాధా న్యతను ఇస్తూ అభివృద్ధి కోసం అనేక పథకాలను తెచ్చారని అన్నారు. అందులో భాగంగా గీతా కార్మికులకు హరితహారంలో ఈత వనాలు పెంచుకుని అవకాశం కల్పించారని తెలిపారు. ప్రస్తుతం ఏడాదికి ప్రతి చెట్టుకు గ్రామీణ ప్రాంతంతో ఇరవై ఇదురూపాయలు, అర్బన్ ప్రాంతంలో రూ. 50 చెల్లిస్తున్నారని అన్నారు. అలాగే లైసెన్స్ రెనివల్స్‌ను ఐదు నుంచి పదిసంవత్సరాలకు పెంచడం సంతో షించ దగ్గ పరిణామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మహేష్‌గౌడ్, మహేందర్‌గౌడ్, నాగార్జున్‌గౌడ్, బాలకిషన్‌గడ్, నర్సిములుగౌడ్‌లు పాల్గొన్నారు.

2018 క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలండర్ ఆవిష్కరిస్తున్న ఛారిటబుల్ ట్రస్టుసభ్యులు

మక్తల్‌టౌన్, డిసెంబరు31: వట్టంరతన్ కుమార్‌గుప్తా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్‌పట్టణంలోని వెంకటేశ్వరగార్డెన్స్‌లో 2018 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించారు. ట్రస్టు అధ్యక్షుడు వట్టరతన్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈకార్య క్రమంలో ట్రస్టుసభ్యులు మల్లేష్, ఆనంద్, వెంకట్రాములు, అనిల్, బాస్కర్‌లు పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో..

తపస్ 2018నూతన క్యాలండర్‌ను ఆదివారం ఎంఈవో లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తపస్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, వెంకట్రాములు, నర్సిరెడ్డి, నర్సిములు, రాందాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

నవాబ్‌పేట, డిసెంబరు 31: మండల పరిధిలోని యన్మ నగండ్ల గ్రామంలో అయ్యప్పపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు జంగయ్య, వెంకటేష్ ఆధ్వర్యంలో 18 మెట్ల పడిపూజ కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టీఆర్టీలో
అవకాశం కల్పించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న భాష పండితులు

మక్తల్‌టౌన్, డిసెంబరు 31: హిందీ విద్వాన్ తో హెచ్‌పీటీ చేసి టెట్ అర్హత పొందిన వారికి టీఆర్‌టీ 2017 రాసేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భాషా పండితులు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీచేయబోయే ఉపాధ్యాయ నియామక పరీక్షకు హిందీ విద్వాన్ తో హెచ్‌పీటీ చేసి టెట్ అర్హత సాధించిన వారికి అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాలు హిందీ హెచ్‌పీటీ చేసిన వారికి డీఎస్సీ రాసేందుకు అవకాశం ఇచ్చారని తెలంగాణ ప్రభుత్వం కూడా గురుకుల ఉపాధ్యాయులు నియామకపరీక్షలకు నిర్వహించే పరీక్షలకు హెచ్‌పీటీ చేసిన వారికి జీవో 25ను సవరించి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందీపండిత్ నాయకులు నర్సిములు, మహేష్, ఏ.నర్సిములు, తిమ్మన్న, బాలక్రిష్ణ, సత్యనారాయణ, ఆనంద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

నేటి నుంచి కేజీబీవీలలో కొత్త మెనూ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబరు 31 : మహబూబ్ నగర్ జిల్లాలోని 25 కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, మాడల్‌స్కూల్స్, టీఎస్ ఈఐఎస్ పాఠశాలల్లో సోమవారం నుంచి కొత్త మెనూ ప్రారంభించే విధంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ జి.కిషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించి వారంలో రెండు రోజుల పాటు మటన్ , రెండు రోజులు చికెన్ , ఒక రోజు గుడ్డు, ప్రతి రోజు నెయ్యి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

● మెనూ ఇలా

● ఆదివారం ఉదయం - చపాతి, ఆలుకుర్మ, మధ్యాహ్నం భగార రైస్- చికెన్ కర్రి, సాయంత్రం టీ, స్నాక్స్, రాత్రికి అన్నం, కూరగాయలు

● సోమవారం ఉదయం - ఇడ్లి, సాంబార్, చట్నీ, మధ్యాహ్నం రైస్, ఉడకబెట్టిన గుడ్డు, పప్పు, కర్రి, రసం, పెరుగు, నెయ్యి, సాయంత్రం స్నాక్స్ ఉడకబెట్టిన పల్లీలు, టీ, రాత్రికి రైస్, చట్నీ, సాంబారు, బటర్‌మిల్క్, పండ్లు.

● మంగళవారం ఉదయం ఉప్మా, పల్లీల చెట్నీ, లెమన్ రైస్, మధ్యాహ్నం రైస్, ఉడకబెట్టిన గుడ్డు, కర్రి, పప్పు, రసం, పెరుగు, నెయ్యి. సాయంత్రం స్నాక్స్ గుగ్గిల్లు, టీ, రాత్రికి రైస్, చట్నీ, సాంబారు, బటర్‌మిల్క్, పండ్లు.

● బుధవారం ఉదయం పూరి, పెసరపప్పు, మధ్యాహ్నం రైస్, బెండకాయ కర్రి, పప్పు, రసం, గట్టి పెరుగు, నెయ్యి, సాయంత్రం బొంగులు, స్వీటు, టీ, రాత్రికి రైస్, చికెన్ కర్రి, చట్నీ, సాంబారు, బటర్ మిల్క్.

● గురువారం ఉదయం ఇడ్లి, సాంబారు , చెట్నీ. మధ్యాహ్నం రైస్, గుడకబెట్టిన గుడ్డు, పప్పు, రసం, పెరుగు, సాయంత్రం స్నాక్స్ అటుకులు, టీ, రాత్రికి రైస్, కర్రి, సాంబర్, బటర్‌మిల్క్, పండ్లు.

● శుక్రవారం ఉదయం ఉప్మా, పెసరట్టు, పాలు, మధ్యాహ్నం రైస్, ఉడకబెట్టిన గుడ్డు, పప్పు, సాంబారు, పెరుగు. సాయంత్రం స్నాక్స్, పట్టిపట్టీలు, నువ్వులపట్టీలు, టీ, రాత్రికి రైస్, కర్రి, సాంబారు, బటర్ మిల్క్, పండు.

● శనివారం అటుకులు, ఉప్మా, మధ్యాహ్నం రైస్, వెజిటేబుల్ కర్రి, పప్పు, పెరుగు, నెయ్యి, సాయంత్రం స్నాక్స్ గులాబ్‌జామ్/ సేమియా/ రవ్వకేసరి/ఫ్రూట్‌సలాడ్, రాత్రికి రైస్, కర్రి, సాంబారు, బటర్‌మిల్క్ పండు.

అదే విధంగా వారంలో మొదటి రోజు మటన్ కర్రి, రెండవ రోజు చికెన్ , మూడవ రోజు మటన్ , నాల్గవ రోజు చికెన్ ఇవ్వాల్సి ఉంటుంది.

కేజీబీవీలకు వాటర్ హీటర్లు

- పదిహేనురోజుల్లో అందుబాటులోకి
- దూరం కానున్న చన్నీటి ఇక్కట్లు
- 4,500 మంది విద్యార్థినులకు ఉపశమనం

మహబూబ్‌నగర్, విద్యావిభాగం, డిసెంబర్ 31: శీతాకాలంలో చన్నీటిస్నానం చేసుకునేందుకు ఇబ్బందులకు గురవుతున్న బాలికల సమస్యలను దూరం చేసేందుకు ప్రభుత్వం జిల్లాలోని 25 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలకు సోలార్ వాటర్‌హీటర్‌లను అందించాలని నిర్ణయించింది. దీంతో బాలికల చన్నీటి ఇక్కట్లకు ఫుల్‌స్టాప్ పడనుంది. జిల్లాలోని అన్ని కేజీబీవీలలో సంక్రాంతి సెలవులకంటే ముందే వీటిని బిగించేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు. ఒక్కో సోలార్ హీటర్‌ను సుమారు రూ.2.50లక్షల వ్యయంతో కొనుగోలు చేసేందుకు నిర్ణయించారు. ఇప్పటికే కేజీబీవీలలో సమస్యలను క్రమేపీ పరిష్కరించుకుంటూ వస్తున్న విషయం తెలిసిందే. తాగునీటి వసతి కల్పించడంతో పాటు, పాత మండలాల్లోని కేజీబీవీలకు ఇప్పటికే సొంతభవనాలను సమకూర్చారు. కొత్తగా ఏర్పాటైన నాలుగు కేజీబీవీలలో మాత్రం సొంత భవనాల్లేకపోవడంతో అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు.

పదిహేను రోజుల్లో అందుబాటులోకి

కేజీబీవీలలో చదివే బాలికలకు చన్నీటి స్నానంతో చర్మరోగాల బారిన పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సోలార్‌హీటర్లతో వేన్నీళ్లు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం, ఆ సేవలను పదిహేనురోజుల్లో అందుబాటులోకి తేనుంది. కేజీబీవీలలో హీటర్లు బిగించేందుకు ఇప్పటికే ఒక సంస్థతో కాంట్రాక్ట్ కుదుర్చుకున్న విషయం తెలిసింది.

త్వరలో అందుబాటులోకి సోలార్‌హీటర్లు

జిల్లాలోని అన్ని కేజీబీవీలలో మరో పక్షం రోజుల్లో సోలార్‌హీటర్లు అందుబాటలోకి వస్తాయి. ఒక్కో చోట రూ.2.50లక్షల వ్యయంతో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి.

- ఆస్రాఖాద్రి, సెక్టోరియల్ అధికారి

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

- దవాజీపల్లెలో డీఆర్డీవో గణేష్



మరుగుదొడ్లపై అవగాహన కల్పిస్తున్న డీఆర్డీవో గణేష్

పాన్‌గల్, డిసెంబరు31: గ్రామాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకొని బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీఆర్డీవో గణేష్ అన్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆయన వనపర్తి జిల్లా దవాజీపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామానికి మంజూరైన 237 మరుగుదొడకుగాను వంద మరుగుదొడ్లుపూర్తి కాగా మిగతావి నిర్మాణంలో ఉన్నాయన్నారు. ప్రారంభం కాని ఇళ్లను ఆయన సందర్శించి ఇంటి యజమానులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్డి నిర్మించుకున్నవారికి ప్రభుత్వం రూ.12వేలు అందిస్తుందన్నారు. గ్రామస్థులు సద్వినియోగం చేసుకొని మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆయన మార్కింగ్ వేసి పనులను ప్రారంభించారు. ఆయన వెంట ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీవో రాములు, టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్‌గౌడ్, ఉపసర్పంచ్ కృష్ణయ్యగౌడ్, నాయకులు వెంకటయ్యాయాదవ్, సురేందర్‌గౌడ్, గ్రామస్థులు ఉన్నారు.

'కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం'



ప్రశంసాపత్రం అందిస్తున్న మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ లలితాముదిరాజ్

మక్తల్‌టౌన్, డిసెంబర్31: తెలంగాణ రాష్ట్రంలో వివిధ కళారంగాల్లో కళలు ప్రదర్శిస్తున్న కళాకారులను ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహకాలు అందిస్తూ గుర్తింపునిస్తోందని మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లాల ఆర్గనైజర్ లలితా ముదిరాజ్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ, తెలంగాణ కళావైభవం, నటరాజ నాట్య కళా మండలి సంయుక్త నిర్వహణలో పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విశ్వహిందూపరిషత్ , భజన మండలి సభ్యులు పలు సేవా కార్యక్రమాలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేసిన వారిని అభినందిస్తూ జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కళాకారులు పూర్వం గ్రామీణ ప్రాంతాల్లో కళలను బతికిస్తూ ప్రదర్శిస్తున్నవారు, ప్రస్తుత రోజుల్లో ఆ కళలను బతికించాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్ పీ జిల్లా కార్యదర్శి భీంరెడ్డి, పట్టణ కార్యదర్శి సత్యనారాయణగౌడ్, వీహెచ్ పీ సభ్యులు విష్ణుమూర్తి, లక్ష్మీనారాయణ, కావలి విజయ్‌కుమార్, రవీందర్, వాబన్న, జుట్ల హన్మంతు, వెంకటేష్, ముకుందాచారి, శేఖర్‌రెడ్డి, హన్మంతుగౌడ్, బోయనాగప్ప, బోయశాము, నర్సింహారెడ్డి, తిమ్మారెడ్డి, రజినీకాంత్ , యశోదయ్య, లింగన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మూడేళ్లలో రూ.2073 కోట్లతో అభివృద్ధి పనులు

- హైవే 44కు ఆనుకునేలా పాలమూరు అభివృద్ధి
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 31 : గత మూడేళ్లలో పాలమూరు నియోజకవర్గాన్ని రూ.2073 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, పాలమూరులోని అన్ని వర్గాల ప్రజలకు పాదాభివందనాలు తెలుపుతున్నానని చెప్పారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి సహకారంతో ఈ ఏడాది మరిన్ని అభివృద్ధి, సంక్షేమపథకాలు చేపడగతామన్నారు. దివిటిపల్లి వద్ద ఐటీ టవర్‌ను నిర్మించేందుకు పారిశ్రామివేత్తలతో మాట్లాడామని, ఎన్నో కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. దివిటిపల్లికి ఆనుకుని ఉన్న జాతీయరహదారి 44 వరకు పాలమూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, దివిటిపల్లి వద్దనే పాలమూరుకు ముఖద్వారం ఏర్పాటుచేస్తామన్నారు. జడ్చర్ల-మరికల్ జాతీయరహదారి విస్తరణ పనులు చేపడుతున్నామని, త్వరలోనే ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి, ఎంపీ జితేందర్‌రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లి పట్టణంలో రహదారి విస్తరణ పనులకు నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. పాలమూరు పర్యాటకంగా హైదరాబాద్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని, సందర్శకులు వస్తే ఇక్కడ రెండ్రోజులు ఉండి పోయేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. హరితవనం రాష్ట్రంలోనే నెంబర్‌వన్ అని చెప్పారు. పాలమూరు చుట్టూ రింగ్‌రోడ్డు ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన పాలమూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో నాయకులు రాధ, రాజేశ్వర్‌గౌడ్, రాజేశ్వర్, కోరమోని వెంకటయ్య, కె రాములు, అమరేందర్‌రాజు, శాంతయ్య, శివశంకర్, శరత్ చంద్ర, సుధీప్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

[redacted] వార్తలు

ఘణపురం బ్రాంచ్ కెనాల్ పనులను పరిశీలించిన నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, డిసెంబరు31: ఘనపురం బ్రాంచ్ కెనాల్ పనులను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. శనివారం రాత్రి మండల పరిధిలోని మామిడిమాడ గ్రామంలో ఎంపీటీసీ నిరంజన్‌గౌడ్ ఇంట్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఉదయం నేరేడు చెరువు రిజర్వాయర్ నుంచి మంగనూరు వరకు కొనసాగుతున్న ఘనపురం బ్రాంచ్ కెనాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖిల్లాఘనపురం మండలంతో పాటు పెద్దమందడి, అడ్డాకుల, భూత్‌పూర్ మండలాలకు కలిపి 25వేల ఎకరాలకు సాగునీరందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ కోవలో మంగనూరు నుంచి 24 కిలోమీటర్ల మేరకు ఘనపురం బ్రాంచ్ కెనాల్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. రెండు, మూడు రోజుల్లో బ్రాంచ్ కెనాల్ పనులను పూర్తి చేస్తామన్నారు. భూములు ఇచ్చి సహకరించిన రైతులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఖరీఫ్ నాటికి ఖిల్లాఘనపురంలోని అన్ని చెరువులు సాగునీటితో నింపుతామని, ఘనపురం సస్యశామలం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. బ్రాంచ్ కెనాల్‌లో భాగంగా ఒకే సంవత్సరంలో బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయడం సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశామలం చేసేందుకే మరో అయిదేళ్లలో అన్ని సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రజక మహాసభను జయప్రదం చేయండి'

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 31: జనవరి 7నహైదరాబాదులో జరిగే రజక మహాసభను జయప్రదం చేయాలని రజక యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్ర మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జరక సంఘం కార్యాలయంలో రజక యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్త గండ్ల శ్రీలక్ష్మీ చేపట్టిన తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర డిసెంబరు 31కి 7వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్నదని అన్నారు.

పట్టణంలో సందడి

నాగర్‌కర్నూల్‌అర్బన్: డిసెంబరు 31 సెలబ్రేషన్ తో ఆదివారం నాగర్‌కర్నూల్ పట్టణంలో ప్రజలు, యువకులు ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం పొద్దున నుంచే మటన్ , చికెన్ మార్కెట్లు, మందు దుకాణాలు, బేకరీ షాపులు, ఫ్రై సెంటర్లు, బార్‌లు, రెస్టారెంట్లల్లో యువత దావతులు చేసుకుని సందడి చేశారు. ఇళ్లలో సైతం కుటుంబ సభ్యులు ఆనందంగా గడిపారు. విద్యార్థులు, మహిళలు కేక్‌లు కొనుగోలు చేసేందుకు బేకరీల్లో సందడిచేశారు. పలువురు ప్రశాంతంగా వేడుకలు చేసుకున్నారు.

వార్తలు

యుద్ధ ప్రాతిపదికన
పనులు చేపట్టాలి

- ప్రణాళిక సంఘం

ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి

బిజినేపల్లి డిసెంబరు 31: యుద్ధప్రాతిపదికన కేఎల్ఐ కాలువ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆదివారం మండలంలోని లట్టుపల్లి ప్రాంతంలో కేఎల్ఐ కాలువ డిస్ట్రిబ్యూటర్ కెనాల్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. కేఎల్ఐ కాలువ ద్వారా దేవరకద్ర ప్రాంతానికి తాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు.

పథకాల అమలులో
సర్కారు విఫలం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్లురవి

నవాబ్‌పేట, డిసెంబరు 31: పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్లురవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ నిధుల ఆదాయంతో ధనిక రాష్ట్రంగా ఉండేదన్నారు. నాలుగేళ్లలో బంగారు తెలంగాణ పోయి అప్పుల్లో నంబర్‌వన్ గా ఎలా నిలిచిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నలుగురికి రాజకీయ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం లక్ష ఉద్యోగాల్లో నోటిఫికేషన్ విడుదల ఎపుడు చేస్తుందో చెప్పాలన్నారు. సమావేశంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అక్తర్, బంగ్లరవి, బాబర్, రాంచంద్రయ్య, నవాజ్‌రెడ్డి, కొల్లూర్ రాజు, రుద్రారం నర్సిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

- ఉమ్మడి జిల్లాలో 2,38,428 వ్యవసాయ కనెక్షన్లు
- 9 గంటల సరఫరాతో 2.54 మిలియన్ యూనిట్లు..
- 24 గంటలతో 3.80 మిలియన్ యూనిట్ల కరెంట్ ఖర్చు

24/7

వ్యవసాయానికి నేటి నుంచి నిరంతర విద్యుత్

మహబూబ్‌నగర్ జిల్లాలోని విద్యుత్ సర్వీసులు

కేటగిరి	సర్వీసులు
గృహ వినియోగం	2,75,162
కమర్షియల్	33,071
ఇండస్ట్రియల్	2,777
కాటన్ మిల్స్	278
వ్యవసాయం	89,509
వీధి లైట్లు	3,932
ఇతరములు	2415
హెచ్ .టీ కనెక్షన్లు	208

ఉమ్మడి జిల్లాలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు

జిల్లా	కనెక్షన్లు	ఆటోమేటిక్ స్టార్టర్లు
మహబూబ్‌నగర్	89,509	70 వేలు
నాగర్‌కర్నూల్	80,000	65 వేలు
వనపర్తి	37,317	26 వేలు
జోగులాంబ గద్వాల	31,602	24 వేలు

పాలమూరు డిసెంబరు 31: అన్నదాతకు తీపి కబురు.. రేయింబవళ్లు కష్టించి పని చేసే వారికి ప్రభుత్వం చేయూతను అందిస్తోంది.. నేటి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ను అందిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసింది. డిసెంబర్ 29 అర్ధరాత్రి నుంచే ట్రయల్ రన్‌ను ప్రారంభించింది. నవంబర్‌లో కూడా ఐదు రోజులపాటు సన్నాహకంగా 24 గంటల విద్యుత్ ను సరఫరా చేసి, లోటుపాట్లను, సాంకేతిక లోపాలను గుర్తించి సవరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2,38,428 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. అందులో సుమారు లక్షా 90 వేల సర్వీసులకు ఆటో స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. అన్ని రకాల సర్వీసులకు విద్యుత్ ను వినియోగించడంతో రోజుకు 5.096 మిలియన్ యూనిట్లు, నెలకు 152.89 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఖర్చవుతోంది. ఒక బోరు 9 గంటలపాటు నడిస్తే 33 యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంది. అదే 24 గంటలపాటు నడిస్తే 89 యూనిట్లు ఖర్చవుతుంది. మొత్తం వ్యవసాయ బోర్లకు తొమ్మిది గంటల విద్యుత్ వాడకంతో రోజుకు 2.54 మిలియన్ యూనిట్లు, 24 గంటల సరఫరాతో 3.80 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది.

ఆటోమెటిక్ తీయాల్సిందే

ఇప్పటి వరకు నాలుగు, ఆరు, తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాతో అధికశాతం రైతులు బోర్లకు ఆటోమెటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. ఇక నుంచి 24 గంటలపాటు విద్యుత్ ను సరఫరా చేస్తుండడంతో వాటి అవసరం ఉండదని, రైతులు స్వచ్ఛందంగా వాటిని తొలగింపజేసుకోవాలని విద్యుత్ శాఖ చెబుతోంది. '24 గంటల విద్యుత్ ను సరఫరా చేస్తున్నందున రైతులు పొలంలో ఉన్నప్పుడే మోటార్లు నడుపుకోవాలి. విద్యుత్ సరఫరాను సద్వినియోగం చేసుకోవాలి. విద్యుత్ , భూగర్భ జలాలు దుర్వినియోగం కాకుండా ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి' అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. మోటర్లు నిరంతరం నడిస్తే సీజన్ లో రెండెకరాలకు నీరిచ్చే బోర్లు ఎకరాకు కూడా ఇవ్వవని అధికారులు చెబుతున్నారు. మోటర్లు నిరంతరం నడవడం వలన తొందరగా వేడెక్కి, వైండింగ్ కాలిపోయే ప్రమాదం ఉంటుందని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, అచ్చంపేట డివిజన్లలో యేటా భూగర్భ జలాలు అడుగంటి, తాగునీటికి నీరందని పరిస్థితులు ఎదురవుతున్నాయి. బోర్లు నిరంతరం నడిస్తే భూగర్భ జలాలు తగ్గి, తాగునీటి ఎద్దడిని ఎదుర్కొవాల్సి వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

స్టార్టర్లు ఎందుకు పయోగించరాదంటే

ఆటోమెటిక్ స్టార్టర్ల వినియోగంతో ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని మోటార్లు ఒకేసారి ఆన్ అవుతాయి. దాంతో బోరు ప్రారంభంలో విద్యుత్ లోడు 6-8 రెట్లు అధికం అవుతుంది. దాంతో సబ్‌స్టేషన్లపై అధిక లోడ్ పడడంతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోతాయి. భూగర్భ జలాలు అడుగంటి, పంటకు అవసరమైన సమయంలో నీటి కొరత ఏర్పడుతుంది. విద్యుత్ వృథా అవుతుంది. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడంతో లోడు నియంత్రణలో ఉంటుంది. డిస్టిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్(డీటీఆర్)పై అదనపు భారం తగ్గుతుంది.



మహబూబ్‌నగర్‌లోని విద్యుత్ భవన్

నిరంతరం విద్యుత్ శుభ సూచకం



తెలంగాణ ప్రభుత్వం 24 గంటలపాటు విద్యుత్ ను సరఫరా చేయాలని నిర్ణయం తీసుకోవటం ఆనందం కలిగిస్తోంది. నిరంతరం విద్యుత్ ఉండడంతో ఆటోమెటిక్ స్టార్టర్ల అవసరం ఉండదు. పగటి పూటనే పొలానికి నీరు పారబెట్టుకుంటాం.

– రాజు, రైతు, దేవరకద్ర

ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు అనివార్యం



ఆటోమెటిక్ స్టార్టర్లను అనివార్యంగా రైతులు తొలగించాల్సిందే. విద్యుత్ శాఖ నుంచి వాటిపై నిషేధం ఉంది. వీటిని వాడిన వారిపై కేసులు నమోదు చేయాలని పై అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. వీటి వల్ల సబ్ స్టేషన్ పై అధిక లోడ్ పడుతుంది. సరఫరాలో అంతరాయం కలుగుతుంది. విద్యుత్ పరికరాలు కాలిపోతాయి.

- కె.రాముడు, ఎస్.ఈ(టీఎస్ ఎస్పీడీసీఎల్), మహబూబ్‌నగర్

రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

- ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి
- ఉద్యోగాల నియామకాల్లో కేసీఆర్ నిర్లక్ష్యం
- పాలకుల తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- ఎమ్మెల్యే చిన్నారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తి టౌన్: ఎన్నికల హామీలను నెరవేర్చని టీఆర్ఎస్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే చిన్నారెడ్డి జోస్యం చెప్పారు. ఆదివారం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులదే కీలకపాత్ర అన్నారు. అలాంటి వారికి ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యోగాలు అవకాశాలు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలను కేసీఆర్ తీవ్ర నిరాశకు గురిచేశారని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డాక ఉద్యోగులకు ఫుల్ ఫిట్‌మెంట్ ఇస్తామని ఇంత వరకు ఇవ్వలేదన్నారు. 2017 ప్రారంభంలోనే 11వ పీఆర్సీ ఇవ్వాల్సి ఉండగా ఏడాది ముగిసినా ఇప్పటికీ అందలేదన్నారు. 2018 జనవరి లోనైనా 11వ పీఆర్ఎస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మాయమాటలు చెప్పి ఉద్యోగులను మోసం చేస్తున్నాడని విమర్శించారు. ఉద్యోగుల కోసం తీసుకొచ్చిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఆంధ్రాలో పనిచేసే తెలంగాణ ఉద్యోగులను స్వరాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. కొత్త సంవత్సరంలో వనపర్తి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. జిల్లా వనపర్తి ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు తిరుపతయ్య, రాగివేణు, బ్రహ్మంచారి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖమ్మర్ మియ్య, వెంకటస్వామి, సత్యారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సహదేవ్ యాదవ్, ఎండీ బాబా, ప్రభాకర్‌రెడ్డి, అబ్దుల్లా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితానికి పాటుపడాలి

● రెడ్డి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సూచన



రెడ్డి సేవాసమితి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, రెడ్డి సంఘం నాయకులు

వెల్దండ , డిసెంబరు 31: సమాజంలో రెడ్డి కులస్థులకు ప్రత్యేకస్థానం ఉందని ఈ కులంలోని ప్రతి ఒక్కరూ సమాజహితానికి పాటుపడాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో పాలమూరు రెడ్డి సేవాసమితి నియోజకవర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆ సంఘం నాయకులతో కలిసి నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పాలక ప్రభుత్వం రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కల్యాణలక్ష్మి వర్తించేలా చూస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తలసాని లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజితారెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డిజాగృతి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి, డాక్టర్ హరికాంత్ రెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?


తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

రంగులు వేయండి



జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి

కర్నిలో సరస్వతీమాత విగ్రహం ఆవిష్కరణ

మక్తల్‌రూరల్,డిసెంబర్31: మక్తల్ వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సేవాకార్య క్రమాలను మరింత విస్తృతం చేయాలని వాసవీక్లబ్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు అన్నారు ఆదివారం మక్తల్ మండలం కర్ని గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీదేవి, మహాత్మాగాంధీ విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గుప్తా, ఉపసర్పంచి కట్టసురేష్ కుమార్‌గుప్తా, డిప్యూటీ గవర్నర్ నరహరి, ఆలయ అధ్యక్షుడు మన్నాని వెంకటేష్, వాసవీక్లబ్ సభ్యులు మన్నాని నాగరాజు, విజయ్‌కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

పెన్షన్లకోసం వేదిస్తున్న బీపీఎం

మక్తల్‌రూరల్, డిసెంబర్31: మక్తల్ మండలంలోని గుడిగండ్ల, జౌళాపురం గ్రామాల బీపీఎం భరత్ కుమార్ పెన్షన్లు ఇవ్వకుండా వృద్ధులను వేదిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు ప్రతాప్‌రెడ్డి ఆదివారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దేవాలయం వద్దగానీ, పాఠశాల వద్దగానీ నిర్ణీత తేదీల్లో పెన్షన్లు ఇవ్వకుండా తన ఇంటి వద్ద గంటల తరబడి వృద్ధులను ఇబ్బందులు పెడుతున్నాడని అన్నారు. అంతేకాకుండా ఎప్పుడుపడితే అప్పుడు పెన్షన్లు ఇస్తూ వృద్ధులను వేదిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రతినెలా సంబంధిత తేదీల్లో వృద్ధులను ఇబ్బందులకు గురిచేయకుండా సమాయానికి పెన్షన్లు అందించేలా చర్యలకు తీసుకోవాలని వాయన కోరారు.